ప్రతి అక్షరం - ప్రజల కోసం
# రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
పేజీలు : 8
సంపుటి : 4
సంచిక : 10
ఆదివారం 20 జూలై 2025
చీఫ్ ఎడిటర్ : గొట్టిపర్తి భాస్కర్
HYDERABAD, KARIMNAGAR, KHAMMAM, NALGONDA, NIZAMABAD, WARANGAL, MAHABUBNAGAR.RANGAREDDY, MEDAK, ADILABAD

## ఆసియా కప్ 2025 నుంచి వైదొలగాలని భారత్ నిర్ణయం?



07

## హైకోర్టు సీజేగా జస్టిస్ ఏకే సింగ్ ప్రమాణం



**రాజ్‌భవన్‌లో ప్రమాణం చేయించిన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ**

**సీఎం రేవంత్ తదితరుల హాజరు**

**రోమింగ్ న్యూస్, హైదరాబాద్ :** తెలంగాణ హైకోర్టు కొత్త ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ ఆపరేశ్ కుమార్ సింగ్ (ఏకే సింగ్) ప్రమాణ స్వీకారం చేశారు. రాజ్ భవన్‌లో మధ్యాహ్నం 12:30 గంటలకు జస్టిస్ ఏకే సింగ్‌తో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి చైర్మన్ సుఖేందర్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ప్రభుత్వ సలహాదారు, డీజీపీ, హైకోర్టు న్యాయమూర్తులు, తెలంగాణ మంత్రులు తదితరులు హాజరయ్యారు.

మిగతా 2 లో



## హైదరాబాద్‌లో వర్షం

**రోడ్లన్నీ జలమయంతో వాహనాదారుల ఇక్కట్లు**

**నైఋతి ప్రభావంతో భారీ వర్షాలకు అవకాశం**

04

## కులగణనతో అభ్యున్నతి

- బీసీలకు సామాజిక న్యాయం
- కులగణన కేవలం డేటా సేకరణ కాదు
- తెలంగాణ మెగా హెల్త్ చెకప్
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- ప్రభుత్వానికి నివేదిక అందచేసిన జస్టిస్ సుదర్శన్ రెడ్డి




**రోమింగ్ న్యూస్, హైదరాబాద్ :** రాష్ట్రంలో జరిగిన కులగణన కేవలం డేటా సేకరణ కాదని.. ఇది తెలంగాణ మెగా హెల్త్ చెకప్‌గా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభివర్ణించారు. రాష్ట్రంలో బీసీల అభ్యున్నతికి, సామాజిక న్యాయం అమలు చేసేందుకు కులగణన ఉపయోగపడుతుందన్నారు. కులగణనపై సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్ రెడ్డి నేతృత్వంలోని నిపుణుల కమిటీ ఎంసీహెచ్‌ఆర్‌డీలో సీఎం రేవంత్‌రెడ్డితో సమావేశమైంది. 300 పేజీల నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది. కులాల వారీగా వెనుకబాటుతనాన్ని విశ్లేషించిన కమిటీ.. కొత్త పాలసీలతో పాటు ప్రస్తుత విధానాలను మెరుగుపరిచేందుకు అవసరమైన సూచనలను నివేదికలో పొందుపర్చింది. కమిటీ సూచనలపై కేబినెట్‌లో చర్చించి ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోనుంది. వెనుకబాటుతనంలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల మధ్య తేడాలు, వాటికి కారణాలను కూడా అధ్యయనం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలో నిర్వహించిన సర్వే చరిత్రాత్మకమైందని.. దేశానికి రోల్ మోడల్‌గా మారుతుందని నిపుణుల కమిటీ అభిప్రాయపడింది. రాష్ట్రంలో చేపట్టిన కులగణనను అధ్యయనం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం నియమించిన స్వతంత్ర నిపుణుల కమిటీ ప్రభుత్వానికి తమ నివేదికను సమర్పించింది. ఎంసీహెచ్‌ఆర్డీలో జరిగిన

మిగతా 2 లో



## 2026 నాటికి కాజీపేటలో రైల్వేకోచ్‌ల ఉత్పత్తి

### 750 కోట్లతో రైల్వే మాన్యుఫాక్చరింగ్ యూనిట్

కాజీపేట రైల్వే మానుఫ్యాక్చరింగ్ ప్రా జెక్ట్ వల్ల చాలా మందికి ఉపాధి అవ కాశాలు కలుగుతాయని రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ అన్నారు. దేశం లోనే ఇది.. పెద్ద రైల్వే మానుఫ్యాక్చరిం గ్ యూనిట్ అని.. వందేభారత్ బోగీ లు కూడా ఇక్కడే తయారవుతాయ ని వెల్లడించారు. 2026 నాటికి కా జీపేటలో రైల్వే కోచ్‌ల ఉత్పత్తి ప్రారం భం అవుతుందని.. కాజీపేట నుంచి త్వరలోనే 150 లోకోమోటివ్‌లు కూడా ఎగుమతి అవుతాయని కేంద్రమంత్రి చెప్పారు. త్వరలోనే కాజీపేట కోచ్ ఫ్యాక్టరీలో మెట్రో కోచ్‌లు కూడా తయావుతాయని రైల్వే మంత్రి చెప్పారు.

- శరవేగంగా సాగుతున్న కోచ్ ఫ్యాక్టరీ పనులు
- వందేభారత్ బోగీలు కూడా ఇక్కడే తయారీ
- పనులను పరిశీలించిన అశ్వినీ వైష్ణవ్, కిషన్ రెడ్డి

**రోమింగ్ న్యూస్, హనుమకొండ :** ప్రధాని మోదీ నాయకత్వంలో భారతీయ రైల్వేలు పురోగమిస్తున్నాయని మంత్రి వెల్లడించారు. కాజీపేటలో రూ.750 కోట్లతో రైల్వే మాన్యుఫాక్చరింగ్ యూనిట్ పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. పనుల పరిశీలన నిమిత్తం శనివారం కేంద్రమంత్రులు యూనిట్‌ను సందర్శించారు. తెలంగాణలో ఇదో పెద్ద ప్రాజెక్టు అని చెప్పిన కేంద్రమంత్రి..

మిగతా 2 లో



## పదవుల కోసం ఏనాడూ పార్టీ మారలేదు

- బీఆర్ఎస్ నుంచి రావడానికి అనేక కారణాలు
- ఇక స్టేట్ ఫైట్
- హుజూరాబాద్ కార్యకర్తలతో ఈటెల రాజేందర్ వ్యాఖ్యలు

.. వివరాలు 3లో



## పదేళ్లు నేనే సీఎం అని ఎలా అంటారు

- ఇది కాంగ్రెస్ విధానాలకు పూర్తిగా వ్యతిరేకం
- రేవంత్ వ్యాఖ్యలపై ఎక్స్ వేదికగా రాజగోపాల్ అభ్యంతరం

.. వివరాలు 2లో

## అక్రమ సంబంధంతో భర్తను కడతేర్చిన భార్య

ఢిల్లీలో వెలుగు చూసిన మరో ఘటన

.. వివరాలు 4లో



02


## కాలుష్యకారక పరిశ్రల తరలింపు

**ఓఆర్ఆర్ అవతలికి వేగంగా తరలించాల్సిందే**

**ఉన్నతస్థాయి సమీక్షలో డిప్యూటీ సీఎం భట్టి**

## సాగర్ నీరు లీక్

**గతంలో మరమ్మత్తులు చేసినా కానరాని ఫలితం**



03



## అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై దుమారం

- పైలట్ ఆత్మహత్యే కారణమంటూ అమెరికన్ మీడియా కథనాలు
- మండిపడుతూ లీగల్ నోటీసులు పంపిన పైలట సంఘాలు

04

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
ఆదివారం 20 జూలై 2025






## హైకోర్టు సీజేగా ఏకే సింగ్ ప్రమాణం

మొదటి పేజీ తరువాయి

కాగా తెలంగాణ హైకోర్టు ఏర్పాటైన తర్వాత జస్టిస్ ఏకే సింగ్ ఏడవ చీఫ్ జస్టిస్ గా నియమితులయ్యారు. త్రిపుర హైకోర్టు సీజేగా పనిచేస్తున్న ఆయన బదిలీపై తెలంగాణకు వచ్చారు. ప్రస్తుతం తెలంగాణ హైకోర్టుకు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా వ్యవహరించిన జస్టిస్ సుజయ్ పాల్ కోల్‌కతా హైకోర్టుకు బదిలీ అయ్యారు. జస్టిస్ ఆపరేష్ కుమార్ సింగ్ 1965 జులై 7న జన్మించారు. ఆయన ఢిల్లీ విశ్వవిద్యాలయం నుంచి ఎల్ఎల్‌బీ పట్టా పొందారు. 1990 నుంచి 2000 వరకు ఉత్తరప్రదేశ్ హైకోర్టులో న్యాయవాదిగా పని చేశారు. 2001లో జార్ఖండ్ హైకోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేశారు. 2012 జనవరి 24న జార్ఖండ్ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2021 ఏప్రిల్ నుంచి జార్ఖండ్ రాష్ట్ర న్యాయ సేవల అథారిటీ ఎగ్జిక్యూటివ్ చైర్మన్‌గా 2022 నుంచి 2023 వరకు జార్ఖండ్ హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా పని చేశారు. 2023 ఏప్రిల్ 17న త్రిపుర హైకోర్టు సీజేగా పదోన్నతి పొందగా తాజాగా ఆయనను తెలంగాణ హైకోర్టుకు సీజేగా నియమిస్తూ కొలీజియం సిఫార్సు చేసింది. ఈ సిఫార్సును రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదించారు.

## పదేళ్లు నేనే సీఎం అని ఎలా అంటారు

### రేవంత్ వ్యాఖ్యలపై ఎక్స్ వేదికగా రాజగోపాల్ అభ్యంతరం



**హైదరాబాద్, జూలై 19:** పదేళ్లూ నేనే సీఎం అని రేవంత్ రెడ్డి అనడం కాంగ్రెస్ పార్టీ విధానాలకు వ్యతిరేకం అని కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. ఇలా అనడం కాంగ్రెస్‌లో లేదని ఆయన శనివారం ట్వీట్ చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం కొల్లాపూర్ మండలం జటప్రోలులో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌కు సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 2034 వరకు ఈ పాలమూరు బిడ్డ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉంటాడని, పాలమూరు గడ్డ నుంచి ప్రభుత్వాన్ని నడిపిస్తాడని అన్నారు. అయితే ఈ వ్యాఖ్యలపై మునుగోడు కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్పందిస్తూ రేవంత్ వ్యాఖ్యలను తప్పు పట్టారు. రాబోయే పదేళ్లు నేనే ముఖ్యమంత్రి అని రేవంత్ రెడ్డి ప్రకటించుకోవడం కాంగ్రెస్ పార్టీ విధానాలకు వ్యతిరేకం అన్నారు. జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్‌లో అధిష్ఠానం ఆదేశాల మేరకు, ప్రజాస్వామ్యబద్ధంగా ముఖ్యమంత్రి ఎన్నిక ఉంటుంది. తెలంగాణ కాంగ్రెస్‌ను వ్యక్తిగత సామ్రాజ్యంగా మార్చుకునే ప్రయత్నాలను నిఖార్సయిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సహించరుని అంటూ కామెంట్ రాశారు.

## ఆర్ఎస్ ప్రవీణ్‌కు సిట్ నోటీసులు

**హైదరాబాద్, జూలై 19:** ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో విచారణలో భాగంగా మాజీ ఐపీఎస్ అధికారి, బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు సిట్ అధికారులు నోటీసులు అందించారు. నోటీసు అందుకున్న రెండు రోజుల్లో ఉదయం 11 నుండి సాయంత్రం 6 గంటల్లోపు వాగ్మూలం ఇచ్చేందుకు తమ కార్యాలయానికి రావాలని పేర్కొన్నారు. కాగా సిట్ నోటీసులపై ప్రవీణ్ కుమార్ స్పందించ లేదు. వాగ్మూలం ఇచ్చేందుకు ఆయన నిరాకరించినట్లు- తెలుస్తోంది. బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా వాంగ్మూలం ఇవ్వాల్సి వస్తుందనే నిరాకరిస్తున్నట్లు- సమాచారం. అయితే ఈనెల 14 న ప్రవీణ్ కుమార్‌కు సిట్ నోటీసులు ఇవ్వగా ఆయన ఇంకా స్పందించలేదు. గతంలో బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు హోదాలో.. బీఆర్ఎస్ ప్రభుత్వం తన ఫోన్ ను హ్యాక్ చేస్తుందని, ఫోన్ ట్యాపింగ్ కి పాల్పడుతుందని కేంద్ర ఎన్నికల సంఘంతో డీజీపీకి ఆయన ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. వాటి ఆధారంగానే ప్రవీణ్ కుమార్‌కు నోటీసులు ఇచ్చారు.

## జూబ్లీహిల్స్ గెలుపు మాదే: టీపీసీసీ చీఫ్

**హైదరాబాద్, జూలై 19:** జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ విజయం సాధిస్తుందని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. అభ్యర్థిని పార్టీ కేంద్ర కమిటీ నిర్ణయిస్తుందని అన్నారు. ఎవరు పోటీలో ఉన్నా కాంగ్రెస్ విజయం లక్ష్యంగా కృషి చేస్తామని అన్నారు. బనకచర్ల విషయంలో హరీశ్‌రావు అబద్ధాలు చెబుతున్నారని విమర్శించారు. ప్రజల ఆకాంక్షల మేరకే తెలంగాణలో పాలన జరుగుతోందని వివరించారు. నిత్యం విమ-ర్శలే లక్ష్యంగా హరీష్ రావు ఎజెండాగా ఉందన్నారు. అంతకుముందు జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో పలువురు నేతలు కాంగ్రెస్‌లో చేరారు. ఎంపీ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో మురళీగౌడ్, సంజయ్‌గౌడ్ పార్టీలో చేరారు. వారికి మహేశ్‌కుమార్ గౌడ్ కండువా కప్పి ఆహ్వానించారు.

## ఉరేసుకుని స్కూల్ టీచర్ ఆత్మహత్య

### స్నేహితుల వేధింపులే కారణమంటూ సెల్ఫీ



**మెదక్, జూలై 19:** మేడ్చల్‌లోని లాడ్జిలో మెదక్ జిల్లాకు చెందిన గవర్నమెంట్ స్కూల్ టీచర్ ఉరేసుకుని చనిపోయిన ఘటన కలకలం రేపింది. మెదక్ పట్టణానికి చెందిన గవర్నమెంట్ టీచర్ కాముని రమేష్(52) శనివారం మేడ్చల్‌లోని ఓ లాడ్జిలో ఉరేసుకుని ప్రాణం తీసుకున్నాడు. చనిపోయే ముందు తీసుకున్న సెల్ఫీ వీడియోలో తన చావుకు ఫ్రెండ్స్ వేధింపులు కారణమని రమేష్ చెప్పాడు. ప్రస్తుతం హవేలీ ఘనపూర్ మండలం సర్ధన జిల్లా పరిషత్ హై స్కూల్‌లో ఇంగ్లీష్ స్కూల్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న రమేష్ గతంలో తెలిసిన వారి దగ్గర పెద్ద మొత్తంలో అప్పులు చేశాడు. అప్పులు, వడ్డీలు భారమై చెల్లించలేక రమేష్ ఏడాది కిందట చేతులెత్తేశాడు. అప్పులిచ్చిన వారి ఒత్తిడితో మెదక్‌లో ఉన్న సొంత బిల్డింగ్, ప్లాట్లు-అమ్మి అప్పులు చెల్లించాడు. తీసుకున్న అప్పులు చెల్లించినప్పటికీ కొందరు ఇంకా డబ్బులు ఇవ్వాలని వేధిస్తున్నారని, కోర్టులో చెక్ బౌన్స్ కేసులు వేసి ఇబ్బంది పెడుతున్నారని, భార్య, పిల్లలను రోడ్డుకు ఈడ్చారని రమేష్ ఆవేదన వ్యక్తం చేశాడు. తన మరణానికి కారణం అయిన వారిని కఠినంగా శిక్షించాలని సెల్ఫీ వీడియోలో ముఖ్యమంత్రి, మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావ్‌కు రమేష్ విజ్ఞప్తి చేశాడు. విషయం తెలుసుకున్న పోలీసులు శవాన్ని స్వాధీనం చేసుకుని పోస్ట్‌మార్టమ్‌కు పంపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# 2026 నాటికి కాజీపేటలో రైల్వే కోచ్‌ల ఉత్పత్తి



మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా ప్రాజెక్ట్ నిర్మాణ పనుల పురోగతిని అధికారులు కేంద్ర మంత్రులకు వివరించారు. అనంతరం అశ్విని వైష్ణవ్ మీడియాతో మాట్లాడుతూ..కాజీపేటలో మెగా రైల్వే కోచ్ ఫ్యాక్టరీని కేంద్రం నిర్మిస్తోందని..పనులు వేగంగా సాగుతున్నా యని అన్నారు. కాజీపేట రైల్వే కోచ్ పరిశ్రమ వరంగల్ జిల్లా ప్రజల చిరకాల వాంఛ అని.. ఆ కోరికను ప్రధాని నరేంద్ర మోదీ నెరవేర్చారని రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ అన్నారు. కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, రైల్వే మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ పనులను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో కలిసి ఆయన పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతిని అధికారులు కేంద్ర మంత్రులకు వివరించారు. భవిష్యత్తులో కాజీపేట ఫ్యాక్టరీలో మెట్రో కోచ్‌లు కూడా తయావుతాయని అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. వరంగల్ ప్రజల కోరికను ప్రధాని నరేంద్ర మోడీ నెరవేర్చారని రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. కాజీపేట రైల్వేకోచ్ పరిశ్రమ అనేది వరంగల్ జిల్లా ప్రజల చిరకాల వాంఛ అని అన్నారు. కాజీపేట రైల్వే కోచ్ పరిశ్రమ అనేది 40 ఏళ్ల పోరాటమని, పివి నరసింహారావు కూడా కాజీపేట రైల్వేకోచ్ ఫ్యాక్టరీ కోసం ప్రయత్నించారని కిషన్ రెడ్డి అన్నారు. రైల్వే వ్యాగన్లు, కోచ్ లు, ఇంజిన్ల తయారీ పరిశ్రమను కాజీపేటకు ప్రధాని మంజూరు చేశారని, మోడీ ఏదైనా మాట ఇస్తే.. తప్పకుండా నెరవేరుస్తారని పేర్కొన్నారు.మోడీ గ్యారెంటీకి ప్రతిరూపమే కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ అని కోచ్ ఫ్యాక్టరీకి ప్రధాని స్వయంగా భూమిపూజ చేశారని అన్నారు. కోచ్ ఫ్యాక్టరీతో 3 వేల మందికి నేరుగా ఉపాధి కల్పిస్తామని, తెలంగాణలోని 40 రైల్వే స్టేషన్లను ఆధునికరిస్తున్నాం అని తెలియజేశారు. వరంగల్ కు ఎయిర్ పోర్టు కూడా ఇప్పటికే రావాల్సి ఉందని, ఎయిర్ పోర్టుకు భూములివ్వాలని గతంలో మాజీ సిఎం కెసిఆర్ ను కోరామని చెప్పారు. భూసేకరణ గురించి ఈ ప్రభుత్వాన్ని కూడా అడుగుతున్నామని, ఎంత త్వరగా భూములిస్తే.. అంత త్వరగా ఎయిర్ పోర్టు పూర్తవుతుందని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. కాజీపేట మానుఫ్యాక్చరింగ్ యూనిట్ తెలంగాణ ప్రజల చాలా ఏళ్ల కల అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు.




# కులగణనతో బీసీల అభ్యున్నతి

మొదటి పేజీ తరువాయి

ముఖ్యమంత్రితో ఇండిపెండెంట్ ఎక్స్పర్ట్ వర్కింగ్ గ్రూప్ చైర్మన్ జస్టిస్ సుదర్శన్ రెడ్డి అధ్వర్యంలోని నిపుణులు సమావేశమయ్యారు. సీఎంతో పాటు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, ఉత్తమ్ కుమార్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్, సీతక్క, సిఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ఎంపీ మల్లు రవి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు సిఎం ముఖ్య కార్యదర్శి వి. శేషాద్రి, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా, సాంఘీక సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శి ఈ.శ్రీధర్, గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి ఏ. శరత్ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. వర్కింగ్ గ్రూప్ చైర్మన్ జస్టిస్ సుదర్శన్ రెడ్డి, వైస్ చైర్మన్ ప్రొఫెసర్ కంచె అయిలయ్య, సభ్యులు ప్రొఫెసర్ శాంతా సిన్హా, ప్రొఫెసర్ హిమాన్షు, డా. సుఖదేవ్ తొరాట్, నిఖిల్ డే, ప్రొఫెసర్ భాంగ్య భూక్య, ప్రొఫెసర్ పురుషోత్తం రెడ్డి, ప్రొఫెసర్ జీన్ డ్రెజ్, ప్రొఫెసర్ థామస్ పికెట్టి, ప్రవీణ్ చక్రవర్తి, సెక్రటరీ అనుదీప్ దురిశెట్టి ఈ సందర్భంగా తమ నివేదికను అందించారు. ఈ సర్వే సైంటిఫిక్ అని నిరూపిత మైందని, తెలంగాణ నిర్వహించిన సర్వే చరిత్రాత్మకమని, దేశానికి రోల్ మోడల్ గా మారుతుందని నిపుణుల కమిటీ- అభిప్రాయపడింది. నిపుణుల కమిటీ- సమర్పించిన నివేదికలోని అంశాలను, సూచనలను కేబినెట్ లో చర్చించి ప్రభుత్వం తదుపరి చర్యలు తీసుకుంటు-ంది. సామాజిక న్యాయం, అన్ని వర్గాల సాధికారత లక్ష్యంగా దేశంలోనే మొదటిసారిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సామాజిక, ఆర్థిక, కుల సర్వేను నిర్వహించింది. మొదటి దశలో 2024 నవంబర్ 6వ తేదీ నుంచి డిసెంబర్ 25వ తేదీ వరకు 50 రోజుల పాటు- రాష్ట్రమంతటా సర్వే నిర్వహించింది. రాష్ట్రంలో ఉన్న మొత్తం జనాభాకు చెందిన సమాచారం సేకరించేందుకు ప్రతి జిల్లాలో ప్రతి 150 కుటుంబాలను ఒక బ్లాక్ గా ఎంచుకుంది. ఒక్కో బ్లాక్ కు ఒక ఎన్యుమరేటర్ను, ప్రతి 10 మంది ఎన్యుమరేటర్లకు ఒక సూపర్వైజర్ను నియమించింది. రాష్ట్రవ్యాప్తంగా 1,03,889 మంది ఎన్యుమరేటర్లు, సూపర్ వైజర్లతో శాస్త్రీయంగా సర్వే చేయించింది. మొదటి విడతలో రాష్ట్రంలో రాష్ట్రంలో 96.9 శాతం కుటు-ంబాలను సర్వే చేసి ఆయా కుటుంబాల వివరాలను 36 రోజుల్లో డేటా ఎంట్రీ- చేయించింది. మొదటి దశలో హౌస్ లిస్టింగ్ చేసిన కుటు-ంబాలు కొన్ని వేర్వేరు కారణాలతో సర్వేలో తమ వివరాలు నమోదు చేయకపోవటంతో ఫిబ్రవరి 16 నుంచి 28 వరకు రెండో విడతలో వివరాల నమోదుకు అవకాశం కల్పించింది. మీ సేవా కేంద్రాలు, జీహెచ్ఎంసీ, ఎంపీడీవో ఆఫీసులు, వెబ్సైట్ ద్వారా తమ వివరాలకు నమోదు చేయించింది. ఈ సర్వే వివరాల నివేదికను ప్రభుత్వం అసెంబ్లీకి సమర్పించింది. సర్వే ఫలితాలను అధ్యయనం చేసి విధాన నిర్ణయాలను రూపొందించేందుకు వీలుగా సర్వే డేటాను విశ్లేషించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రిటైర్డ్ సుప్రీంకోర్టు జడ్జి సుదర్శన్ రెడ్డి అధ్వర్యంలో 11 మంది సభ్యులతో స్వతంత్య్ర నిపుణుల వర్కింగ్ గ్రూప్ను ఏర్పాటు చేసింది. సర్వే ఫలితాలను విశ్లేషించి వివరణాత్మక నివేదికను అప్పగించే బాధ్యతను ఈ నిపుణుల కమిటీకి అప్పగించింది. వివిధ దఫాలుగా సమావేశాలు జరిపిన కమిటీ- డేటాను సేకరించిన పద్ధతి నిశితంగా ఉందని గుర్తించింది. ప్రభుత్వ విధానాల రూపకల్పనతో పాటు- ఇప్పుడు అమల్లో ఉన్న విధానాలను మెరుగుపరిచేందుకు, సామాజిక న్యాయం, సామాజిక సాధికారత మరియు వెనుకబడిన బలహీనవర్గాల వర్గాల అభ్యున్నతిని మెరుగుపరిచేందుకు సహాయపడుతుందని సూచించింది.

# నగరంలోని కాలుష్యకారక పరిశ్రల తరలింపు

### ఓఆర్ఆర్ అవతలికి వేగంగా తరలించాల్సిందే

### ఉన్నతస్థాయి సమీక్షలో డిప్యూటీ సిఎం భట్టి



**హైదరాబాద్,జూలై19 :** ఓఆర్ఆర్ లోపల ఉన్న కాలుష్యకారక పరిశ్రమలన్నిటిని ఔటర్ రింగ్ రోడ్డుకు వెలుపల తరలించే పక్రియను వేగవంతం చేయాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. శనివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఆదాయ వనరుల సమీకరణ సమావేశంలో మంత్రులు, కమిటీ-సభ్యులైన ఉత్తంకుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, జూపల్లి కృష్ణారావులు పాల్గొన్నారు. పరిశ్రమల తరలింపునకు సంబంధించి విధి విధానాలు, తరలింపు కేలండర్ ను రూపొందించాలని, తరలింపు పక్రియకు తుది గడువును ఖరారు చేయాలని సబ్ కమిటీ- సభ్యులు అధికారులను ఆదేశించారు. గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో ఉన్న రాజీవ్ స్వగృహ పథకం కింద వివిధ దశల్లో ఉన్న ఇల్లు, హౌసింగ్ బోర్డు ఆధ్వర్యంలో ఉన్న ఖాళీ స్థలాల విక్రయాలకు సంబంధించి సమావేశంలో సమీక్ష నిర్వహించారు. హౌసింగ్ బోర్డు ఆధ్వర్యంలో కొనసాగే బహిరంగ వేలం పక్రియ పారదర్శకంగా జరిగేలా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సబ్ కమిటీ- సభ్యులు సూచించారు. సామాన్యులు, మధ్య తరగతి వర్గాలకు ఇల్లు అందుబాటులో ఉండేలా హౌసింగ్ బోర్డు అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. గత నెల రోజుల వ్యవధిలో వివిధ శాఖల ఆదాయాల పెరుగుదలపై ఆయా శాఖల్లో ఉన్న అధికారులు సమావేశంలో నివేదిక సమర్పించారు. కమర్షియల్ టాక్స్ శాఖలో 1.8 శాతం, స్టాంప్స్ మరియు రిజిస్ట్రేషన్ శాఖలో 3.6 శాతం, గనుల శాఖలో 7శాతం ఆదాయం పెరుగుదల ఉన్నట్టు- అధికారులు మంత్రులకు నివేదించారు.

సమావేశంలో చీఫ్ సెక్రెటరీ రామకృష్ణారావు, ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రదీప్ కుమార్ సుల్తానియా, పరిశ్రమల శాఖ స్పెషల్ సిఎస్ సంజయ్ కుమార్, గనుల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీధర్, మెట్రోపాలిటన్ ఏరియా నగర అభివృద్ధి శాఖ సెక్రటరీ,ఇలంబర్తి, హెచ్ఎండిఏ కమిషనర్ సర్ఫరాజ్, గనుల శాఖ కమిషనర్ శశాంక, కలెక్టర్లు హరిచందన, నారాయణరెడ్డి, టిజిటిడిసి మేనేజింగ్ డైరెక్టర్ వల్లూరు క్రాంతి, డిప్యూటీ- సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

జనరల్
GENERAL

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక

ఆదివారం
20 జూలై
2025



# SVNలో గ్రాండ్‌గా స్కూల్ ఎలక్షన్స్

- విద్యార్థుల్లో ప్రజాస్వామ్య స్ఫూర్తికి ఆలంబన ఎస్.వీ.ఎన్ "గుట్ట" ఏసిపి శ్రీనివాస్ నాయుడు
- క్రమశిక్షణ...ఉత్సాహం ఎస్.వీ.ఎన్ లో ప్రత్యేకం:సీ.ఐ శంకర్
- ఓటింగు ప్రక్రియలో పోటెత్తిన పేరెంట్స్
- వినూత్న పౌరులను తయారు చేయడమే ఎస్.వీ.ఎన్ లక్ష్యం: SVN ఫౌండర్ గొట్టిపర్తి భాస్కర్
- నాయకత్వం తరగతి గది నుంచి: ప్రిన్సిపాల్ మాధురి
- డిజిటల్ ఓటింగ్ సృష్టికర్త డైరెక్టర్ వృతిక్ కు అభినందనల వెల్లువ









**యాదగిరిగుట్ట, జూలై 19: (రోమింగ్ న్యూస్):** ప్రజాస్వామ్య స్ఫూర్తిని విద్యార్థుల్లో కలిగించేందుకు ఎస్.వీ.ఎన్ చేస్తున్న కృషికి స్టూడెంట్స్ జోరుకు పేరెంట్స్ హుషారు జత కావడంతో ఎస్.వీ.ఎన్ ప్రాంగణం కిట..కిట లాడింది. జనరల్ ఎన్నికలను తలపించే వాతావరణం SVNలో సృష్టించిన యాజమాన్యం...ఉపాధ్యాయ బృందాన్ని అతిథులు...పేరెంట్స్ ప్రశంసలతో ముంచెత్తారు. ఎస్.వీ.ఎన్ లో చేసే ప్రతీ కార్యక్రమం వెరైటీ గా...ఉత్సాహంగా ఉంటుందని వక్తలు అభిప్రాయ పడ్డారు.

యాదగిరిగుట్ట ఏసీపీ శ్రీనివాస్ నాయుడు, రూరల్ సీఐ శంకర్ లు నిర్వహణ తీరుతెన్నులు...పేరెంట్స్ పార్టిసిపేషన్ ను మనస్ఫూర్తిగా అభినందించారు. ప్రజాస్వామ్య స్ఫూర్తికి మరియు సాంకేతిక ఆవిష్కరణలకు అద్భుతమైన ప్రదర్శనగా, SVN డిజిటల్ స్కూల్ ఈరోజు తన విద్యార్థి ఎన్నికలను విజయవంతంగా నిర్వహించింది. ఈ కార్యక్రమం గొప్ప విజయం సాధించడమే కాకుండా, స్మార్ట్ కియోస్క్‌లు మరియు టాబ్లెట్‌ల ద్వారా డిజిటల్ ఓటింగ్‌ను అమలు చేయడంతో పాఠశాల ఎన్నికలలో కొత్త బెంచ్‌మార్క్‌ను నెలకొల్పింది. శనివారం యాదగిరిగుట్ట పట్టణంలో నిర్వహించిన స్టూడెంట్ ఎలక్షన్స్ లో శ్రీనివాస్ నాయుడు మొదటి ఓటును వేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యాదగిరిగుట్ట ఏసీపీ పాలెగార్ శ్రీనివాస్ నాయుడు ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. ఆయన ఈ చొరవ పట్ల తన ప్రశంసలను వ్యక్తం చేస్తూ, "పాఠశాల స్థాయిలో ఇంత ప్రగతిశీల మరియు ప్రజాస్వామ్య పద్ధతిని చూడటం హృదయపూర్వకంగా అభినందిస్తున్నానని చెప్పారు.

ఈ డిజిటల్ ఓటింగ్ వ్యవస్థ వినూత్నంగా ఉండటమే కాకుండా, చిన్న వయస్సు నుండే బాధ్యతాయుతమైన పౌరసత్వం యొక్క విలువలను పెంపొందిస్తుందన్నారు. 30 ఏళ్లుగా వందలాది మంది విద్యార్థులకు ఉచిత విద్యను అందిస్తున్న కరస్పాండెంట్ భాస్కర్ సార్‌ను కూడా ఆయన తన నిస్వార్థ అంకితభావానికి నిదర్శనంగా ప్రశంసించారు. ప్రజాస్వామ్య ప్రక్రియలు ఓటు అనేది చాలా ప్రాధాన్యతో కూడుకున్న అంశంగా ఆయన వివరించారు అలాంటి ప్రాధాన్యతతో కూడిన ఓటరును రకరకాల ప్రలోభాలకు గురిచేసి పోలింగ్ వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్నారని విద్యావంతులు పోలింగ్ ప్రక్రియకు దూరంగా ఉంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయాలు అంటే చదువుకున్న వారు అసహ్యించుకునే పరిస్థితి ఏర్పడిందని దానివల్లనే నగరాల్లో ఓటింగ్ శాతం తగ్గుతుందని ఆయన వివరించారు. ఈ పరిస్థితి పోవాలంటే చిన్ననాటి నుంచి విద్యార్థులకు ఓటు పై అవగాహన కలిగించాలని ఎస్.వీ.ఎన్ చేస్తున్న ప్రయత్నాన్ని ఆయన అభినందించారు. గత 20 సంవత్సరాల క్రితమే ఇక్కడ ఎంతోమందికి తన సూచన మేరకు ఉచిత విద్యను అందించిన ఘనత ఎస్.వీ.ఎన్ యాజమాన్యానిదని ఆయన గుర్తు చేశారు. ఎస్.వీ.ఎన్ లో ఉచిత విద్యలో చదివిన వారు నేడు గొప్ప స్థాయిలో ఉన్నారని ఏసిపి నాయుడు గుర్తు చేయడంతో సభలో హర్షద్వానాలు వ్యక్తం అయ్యాయి. సమాజ వికాసంలో ఎస్.వీ.ఎన్ ఫౌండర్ భాస్కర్ చేస్తున్న కృషి ప్రశంసనీయమైనదని అభినందించారు.

### ఎన్నికలు రెండు పద్ధతులలో నిర్వహించబడ్డాయి:

ప్రాథమిక పాఠశాల ఎన్నికలు: యువ అభ్యాసకుల కోసం అనుకూలీకరించిన డిజిటల్ టచ్ ప్యానెల్‌ల ద్వారా. ఉన్నత పాఠశాల ఎన్నికలు: టాబ్లెట్‌లు మరియు స్మార్ట్ కియోస్క్‌ల ద్వారా, నిరంతరాయంగా మరియు సురక్షితమైన ఓటింగ్ అనుభవాన్ని ఎనేబుల్ చేస్తూ. విద్యార్థులు స్వయంగా కీలక పాత్ర పోషించారు, చాలా మంది తమ ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు మరియు వారి పాఠశాల పట్ల వారి దృష్టిని ప్రదర్శిస్తూ స్ఫూర్తిదాయకమైన ప్రచార ప్రసంగాలు చేశారు. ప్రతి విద్యార్థి నాయకుడిగా భావించిన, ప్రతి ఓటు లెక్కించబడిన మరియు ప్రతి స్వరం ప్రాముఖ్యత పొందిన రోజు అది నిజంగా. ఎస్.వీ.ఎం యొక్క బోధనా మరియు బోధనేతర సిబ్బంది అంతా ఈ కార్యక్రమం యొక్క నిశిత ప్రణాళిక మరియు సజావుగా అమలుకు ప్రశంసలు అర్హులు. వారి బృందకృషి డిజిటల్ ఎన్నికల ప్రక్రియను పారదర్శకత, క్రమశిక్షణ మరియు పండుగ వాతావరణంలో నిర్వహించబడేలా నిర్ధారించింది.

ఈరోజు SVNలో జరిగిన ఎన్నిక కేవలం ఒక ఈవెంట్ కాదు – అది ఒక అనుభవం. పాఠశాలలు సంప్రదాయం, సాంకేతికత మరియు విలువలను ఎలా కలపగలవు అనేదానికి ఒక ప్రకాశవంతమైన ఉదాహరణగా విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు అతిథుల జ్ఞాపకాలలో చిరస్థాయిగా నిలిచిపోతుంది.

### క్రమశిక్షణ...ఉత్సాహంఎస్.వీ.ఎన్ లో ప్రత్యేకం:సీ.ఐ శంకర్

సంస్థ యొక్క గౌరవాన్ని మరింత పెంచుతూ, ప్రత్యేక అతిథిగా హాజరైన యాదగిరిగుట్ట రూరల్ సీఐ శంకర్ మాట్లాడుతూ, "పాఠశాల పిల్లలు ఎన్నికలలో ఇంత చురుకుగా పాల్గొనడం అరుదు. క్రమశిక్షణ, ఉత్సాహం మరియు సాంకేతికత ఆధారిత ప్రక్రియ నిజంగా ప్రశంసనీయం" అని వ్యాఖ్యానించారు.

### ఓటింగు ప్రక్రియలో పోటెత్తిన పేరెంట్స్

అత్యంత స్మరణీయమైన ముఖ్యాంశాలలో ఒకటి, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో – ప్రవహించే నది వలె – వచ్చి, తమ ఓట్లను వేసి, విద్యార్థి పోటీదారులను ప్రోత్సహించడం. వారి భాగస్వామ్యం ప్రజాస్వామ్య ప్రక్రియకు అపారమైన విలువను చేకూర్చింది మరియు పాఠశాల విజన్‌పై వారికి ఉన్న నమ్మకాన్ని ప్రతిబింబించింది.

### వినూత్న పౌరులను తయారు చేయడమే ఎస్.వీ.ఎన్ లక్ష్యం:ఫౌండర్ గొట్టిపర్తి భాస్కర్

SVN డిజిటల్ స్కూల్ కరస్పాండెంట్ గొట్టిపర్తి భాస్కర్ సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ పాఠశాల లక్ష్యం గురించి ప్రస్తావించారు: "మేము కేవలం బోధించము...పిల్లలను రూపాంతరం చేస్తాము... మేము తీసుకునే ప్రతి చొరవ – అది విద్యాపరమైనది లేదా సహ-పాఠ్యపరమైనది అయినా – సామాజిక బాధ్యతాయుతమైన, వినూత్న భవిష్యత్ పౌరులను తీర్చిదిద్దడమే లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ఎన్నికలు భాగస్వామ్య విద్యపై మా నమ్మకానికి అద్దంగా ఉంటుందని చెప్పారు.

### నాయకత్వం తరగతి గది నుంచి: ప్రిన్సిపాల్ మాధురి

ప్రిన్సిపల్ గొట్టిపర్తి మాధురి, తన హృదయపూర్వక ప్రసంగంలో, విద్యార్థుల అభివృద్ధిలో ఎన్నికల ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు: "నాయకత్వం తరగతి గది నుండే ప్రారంభమవుతుంది. ఇలాంటి ఎన్నికలు మా విద్యార్థులలో ఆత్మవిశ్వాసం, కమ్యూనికేషన్ నైపుణ్యాలు మరియు ప్రజాస్వామ్య విలువలను లోతుగా అర్థం చేసుకోవడాన్ని పెంపొందిస్తాయి."

### డిజిటల్ ఓటింగ్ సృష్టికర్త వృతిక్ కు అభినందనల వెల్లువ

డిజిటల్ ఓటింగ్ కాన్సెప్ట్ వెనుక ఉన్న మేధావి డైరెక్టర్ గొట్టిపర్తి వృత్తిక్, ఈ సాంకేతిక పరిజ్ఞానం గల ఈవెంట్ ప్రణాళిక మరియు అమలుపై తన అంతర్దృష్టులను పంచుకున్నారు: "మేము సాంకేతికత విద్యార్థుల భాగస్వామ్యాన్ని పెంపొందించే వ్యవస్థను ఊహించాము. ఉన్నత తరగతులకు స్మార్ట్ కియోస్క్‌ల నుండి ప్రాథమిక తరగతులకు టచ్ ప్యానెల్‌ల వరకు, ఈ ఎన్నికను కేవలం విద్యాపరమైనదిగానే కాకుండా, మరచిపోలేనిదిగా చేయడమే మా లక్ష్యం. ఈ ఘనత మా మొత్తం సిబ్బంది సమిష్టి కృషికి దక్కుతుంది."


























ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
ఆదివారం
20 జూలై
2025



# SVNs Grand School Elections

- Fostering Democratic Spirit in Students
- Yadagirigutta ACP Srinivas Naidu Praises SVN for Nurturing Democracy in Students
- Discipline and Enthusiasm: A Specialty at SVN, Says CI Shankar
- Parents Flock to Voting Process
- SVNs Goal: To Create Innovative Citizens, Says Founder Gottiparti Bhaskar
- Leadership Begins in the Classroom: Principal Madhuri
- Digital Voting Creator Vrutik Praised







Yadagirigutta, July 19: (Roaming News): SVNs efforts to instill a democratic spirit in students, coupled with the enthusiasm of students and parents, made the SVN campus abuzz with activity. The management and teaching staff, who created an atmosphere reminiscent of general elections, were lauded by guests and parents. Speakers noted that every event at SVN is unique and exciting. Yadagirigutta ACP. P Srinivas Naidu and Rural CI Shankar genuinely appreciated the organization and parent participation. Demonstrating a wonderful blend of democratic spirit and technological innovation, SVN Digital School successfully conducted its student elections today. The event was not only a great success but also set a new benchmark in school elections by implementing digital voting through smart kiosks and tablets. ACP P. Srinivas Naidu inaugurated the student elections held in Yadagirigutta town on Saturday by casting the first vote.

Yadagirigutta ACP Palegar Srinivas Naidu, the chief guest at the event, expressed his praise for the initiative, stating%, »»%It is heartwarming to see such a progressive and democratic method at the school level%.µµ %He added that this digital voting system is not only innovative but also fosters the values of responsible citizenship from a young age. He also commended Correspondent Bhaskar Sir for providing free education to hundreds of students for 30 years, calling it a testament to his selfless dedication. He explained that voting in democratic processes is an element of great importance and expressed regret that educated people are staying away from the polling process due to various temptations corrupting the system. He elaborated that politics has become a source of disgust for the educated, leading to a decrease in voting percentages in cities. He praised SVN%µ%s efforts to educate students about voting from an early age to overcome this situation. He recalled that the SVN management had provided free education to many at his suggestion 20 years ago. Cheers erupted in the assembly when ACP Naidu reminded everyone that those who received free education at SVN are now in great positions. He praised SVN Founder Bhaskar%µ%s commendable efforts in societal development.

### Discipline and Enthusiasm: A Specialty at SVN, Says CI Shankar

Further enhancing the institutions prestige, Yadagirigutta Rural CI Shankar, who attended as a special guest, remarked, It is rare for school children to participate so actively in elections. The discipline, enthusiasm, and technology-driven process are truly commendable

### Parents Flock to Voting Process

One of the most memorable highlights was the large number of parents who came - like a flowing river - to cast their votes and encourage the student candidates. Their participation added immense value to the democratic process and reflected their faith in the schools vision.

### SVNs Goal: To Create Innovative Citizens, Says Founder Gottiparti Bhaskar

SVN Digital School Correspondent Gottiparti Bhaskar addressed the gathering, stating the schools objective: We dont just teach... we transform children... Every initiative we undertake - whether academic or co-curricular - aims to produce socially responsible, innovative future citizens. These elections reflect our belief in participatory education%.µµ

### Leadership Begins in the Classroom: Principal Madhuri

Principal Gottiparti Madhuri, in her heartfelt speech, emphasized the importance of elections in student development : Leadership begins in the classroom. Such elections foster confidence, communication skills, and a deeper understanding of democratic values in our students.

### Digital Voting Creator Vrutik Praised

Gottiparti Vrutik, the mastermind behind the digital voting concept and the Director, shared his insights on the planning and execution of this technology-savvy event%: We envisioned a system where technology enhances student participation. From smart kiosks for higher grades to touch panels for primary grades, our goal was to make this election not just educational but also unforgettable. This achievement is thanks to the collective effort of our entire staff.

### The elections were conducted using two methods:

Primary School Elections: Through digital touch panels customized for younger learners.

High School Elections: Via tablets and smart kiosks, enabling a seamless and secure voting experience.

Students themselves played a pivotal role, with many delivering inspiring campaign speeches, showcasing their confidence, leadership qualities, and vision for their school. It was truly a day where every student felt like a leader, every vote counted, and every voice mattered.

All of SVNs teaching and non-teaching staff deserve commendation for the meticulous planning and smooth execution of this event. Their teamwork ensured that the digital election process was conducted with transparency, discipline, and a festive atmosphere. Todays election at SVN was not just an event—it was an experience. It will remain etched in the memories of students, parents, and guests as a shining example of how schools can combine tradition, technology, and values.

























ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
ఆదివారం 20 జూలై 2025





## తిరుమల 'శ్రీవాణి ట్రస్ట్' తరహాలో..

# యాదగిరిగుట్టలో 'గరుడ ట్రస్ట్'

**త్వరలో అందుబాటులోకి 'గరుడ టికెట్'**
**రూ.5 వేల 'గరుడ' టికెట్ పై ఒక్కరికి మాత్రమే అనుమతి**
**గరుడ టికెట్ పై గర్భాలయ ప్రవేశం, శెల్లా, కనుము, 5 లడ్డూలు, కేజీ పులిహోర, వేదాశీర్వచనం**
**త్వరలో 'యాదగిరి' పేరుతో టీవీ ఛానల్, మాసపత్రిక**
**రూ.20 కోట్లతో సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు**
**రూ.3.60 కోట్లతో ఐదు సర్కిళ్లలో దేవుళ్ళ విగ్రహాలు**
**యాదగిరిగుట్టపైన మీడియా సమావేశంలో ఆలయ ఈవో వెంకటరావు వివరాలు వెల్లడి**



**యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ లోని తిరుమల తిరుపతి దేవస్థానంలో ఏర్పాటు చేసిన 'శ్రీవాణి ట్రస్ట్' తరహాలో.. తెలంగాణ తిరుమలగా విరాజిల్లుతున్న యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో సైతం 'గరుడ ట్రస్ట్' ను ఏర్పాటు కానుంది. గర్భగుడిలో స్వయంభూ నారసింహుడిని భక్తులు ఏ సమయంలోనైనా దగ్గర నుండి దర్శించుకునేలా 'గరుడ ట్రస్ట్' ఏర్పాటు చేసి రూ.5 వేలతో 'గరుడ టికెట్' ను అందుబాటులోకి తేనున్నట్లు ఎండోమెంట్ డైరెక్టర్, యాదగిరిగుట్ట ఆలయ ఈవో వెంకటరావు తెలిపారు. యాదగిరిగుట్టపైన ఈవో కార్యాలయంలో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన వెల్లడించిన వివరాల ప్రకారం.. గరుడ టికెట్ ధర రూ.5 వేలుగా నిర్ణయించగా.. ఒక టికెట్ పై ఒకరిని మాత్రమే అనుమతించనున్నారు. గరుడ టికెట్ తీసుకునే భక్తుడికి ఉదయం సుప్రభాత సేవ నుంచి రాత్రి పవళింపుసేవ వరకు.. ఏ టైంలోనైనా గర్భాలయంలో లక్ష్మీనారసింహులను దర్శించుకునే సౌలభ్యం కల్పించారు. గరుడ టికెట్ తో భక్తులకు స్వామివారి అంతరాలయ ప్రవేశం కల్పించడం, అర్చకుల వేదాశీర్వచనం, శెల్లా, కనుము, 5 అభిషేకం లడ్డూలు, ఒక కేజీ పులిహోర ప్రసాదంతో పాటు.. కొండపైకి భక్తుల వాహనాలకు ఉచిత అనుమతి ఉండనుంది. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలు రెడీ చేసి ప్రభుత్వానికి నివేదిక రూపంలో పంపించామని, ప్రభుత్వ అనుమతి రాగానే 'గరుడ ట్రస్ట్' ద్వారా 'గరుడ టికెట్' ను అందుబాటులోకి తెచ్చి అమలు చేయనున్నట్లు ఈవో వెంకటరావు వివరించారు.

**'యాదగిరి' మాసపత్రిక, టీవీ ఛానల్**

యాదగిరిగుట్ట దేవస్థానం ఆధ్వర్యంలో వైటీడీ పబ్లికేషన్ సంస్థ తరఫున త్వరలో 'యాదగిరి' ఆధ్యాత్మిక తెలుగు మాసపత్రిక, టీవీ ఛానల్ ను ఏర్పాటు చేయనున్నట్లు ఈవో వెంకటరావు తెలిపారు. నిత్యం ఆలయంలో స్వామివారికి నిర్వహించే అన్ని రకాల ఆర్జిత సేవలు, నిత్య కైంకర్యాలు, విశేష పూజలను భక్తజనులు ప్రత్యక్షంగా వీక్షించేలా టీవీ ఛానల్ తో పాటు విస్తృత స్థాయిలో ప్రచారం కల్పించడానికి ఆధ్యాత్మిక మాసపత్రిక ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. పేపర్, ఛానల్ ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలు సైతం రెడీ చేసి ప్రభుత్వానికి నివేదించారు. ప్రభుత్వ అనుమతి రాగానే మాసపత్రిక, ఛానల్ ఏర్పాటుకు సంబంధించిన పనులు షురూ కానున్నాయి. అదేవిధంగా స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులకు భద్రత మరింత పటిష్టం చేయడం కోసం.. కొండపైకి భద్రతాపరమైన ఆధునిక పరికరాలు అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. అలాగే అవుట్ సోర్సింగ్ ప్రాతిపదికన 50 మంది ప్రైవేట్ సెక్యూరిటీని తీసుకోనున్నారు. అలాగే సత్యనారాయణ వ్రత టికెట్ ధర రూ.800 నుండి రూ.1000 కి పెంచారు. టికెట్ పై పూజాసామాగ్రి, పాత్రసామాగ్రితో పాటు అదనంగా స్వామివారి శెల్లా, కనుము, సత్యనారాయణస్వామి ప్రతిమ(చిన్న విగ్రహం) భక్తులకు అందించనున్నారు.

**రూ.20 కోట్లతో 'సోలార్ పవర్ ప్లాంట్'**

ప్రతి ఏడాది ఆలయ కరెంటు బిల్లు కోసం దాదాపుగా రూ.3 కోట్ల నుండి రూ.4 కోట్ల వరకు ఖర్చు అవుతున్న నేపథ్యంలో.. ఖర్చు తగ్గింపు, నిరంతర విద్యుత్ సరఫరా కోసం గ్రీన్ ఎనర్జీ కాన్సెప్ట్ ను ప్రవేశపెట్టనున్నట్లు ఈవో వెంకటరావు తెలిపారు. ఇందులో భాగంగా త్వరలో దేవస్థానం ఆధ్వర్యంలో సుమారు రూ.20 కోట్ల వ్యయంతో 4 మెగావాట్ల బ్యాటరీ ఎనర్జీ స్టోరేజీ సిస్టమ్, అలాగే మరో 4 మెగావాట్ల సోలార్ పవర్ పాయింట్లను ఏర్పాటు చేయనున్నారు. అనుకోకుండా కరెంట్ సప్లయ్ కు అంతరాయం కలిగిన పది సెకన్లలోపే విద్యుత్ పునరుద్ధరించేలా చర్యలు చేపడుతున్నారు. ఈ ఏడాదిలోనే దీనిని ప్రారంభించనున్నట్లు ఈవో వెంకటరావు తెలిపారు.

**ఐదు సర్కిళ్లలో దేవుళ్ళ విగ్రహాలు**

నరసింహస్వామి కొలువై ఉన్న యాదగిరికొండ చుట్టూ ఉన్న రింగు రోడ్డులోని ఐదు సర్కిళ్లకు దేవుళ్ల పేర్లను నామకరణం చేసి విగ్రహాలు ఏర్పాటు చేయనున్నారు. తాత్కాలికంగా సర్కిళ్లలో దేవుళ్ళ ఫొటోలతో బోర్డులను ఏర్పాటు చేస్తామని ఈవో వెంకటరావు తెలిపారు. విగ్రహాల ఏర్పాటు కోసం దాతల సహకారంతో పాటు దేవస్థానం నుంచి నిధులను సమకూర్చనున్నట్లు తెలిపారు. ఒక్కో విగ్రహం 70 అడుగుల ఎత్తులో ఉంటుందని, ఆంజనేయ, గరుడ, ప్రహ్లాద, రామానుజ, యాదరుషి విగ్రహాలు ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఐదు సర్కిళ్లలో ఐదు దేవుళ్ళ విగ్రహాల ఏర్పాటుకు రూ.3.60 కోట్లు ఖర్చు అవుతుందని ఆర్కిటెక్ట్, స్తపతులు, ఇంజినీర్లు అంచనా వేశారని పేర్కొన్నారు. సాధ్యమైనంత తొందరగా విగ్రహాలను సర్కిళ్లలో నెలకొల్పుతామని ఈవో చెప్పారు.

## బొడిగె బిక్షపతి గౌడ్ ని పరామర్శించిన సంజీవ రెడ్డి



మోటకొండూరు,రోమింగ్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీ మాజీ మండల ఉపాధ్యక్షులు బొడిగె బిక్షపతి గౌడ్ ని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు యెల్లంల సంజీవరెడ్డి శనివారం పరామర్శించారు. ఇటీవల అనారోగ్యం కారణంగా మూత్తిరెడ్డిగూడెం లోని వారి నివాసంలో డాక్టర్ల సలహా మేరకు బెడ్ రెస్ట్ తీసుకుంటున్న బొడిగె బిక్షపతి గౌడ్ ని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు యెల్లంల సంజీవరెడ్డి శనివారం ముతిరెడ్డి గూడెంలోని వారి నివాసంలో కలిసి పరామర్శించి, వారికి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు నూనెమూతల సంతోష్, సీనియర్ నాయకులు చాడ శశిధర్ రెడ్డి, ఓర్సు యాదగిరి, పంతుల భూపాల్, మాజీ ఎంపీపీ వెంకటేశ్వర్లు, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు రాజబోయిన రంజిత్, యాదాద్రి భువనగిరి జిల్లా యూత్ కాంగ్రెస్ సెక్రటరీ ఏకు సంతోష్ రెడ్డి, కళ్ళెం నర్సింహ్మా తదితరులు పాల్గొన్నారు.

## జనగామలో విద్యార్థులకు వ్యాసరచన

జనగామ, జూలై 19:: (రోమింగ్ న్యూస్) : జనగామ జిల్లాలో 8వ తరగతి చదువుతున్న ప్రభుత్వ ప్రైవేటు పాఠశాల విద్యార్థులందరికీ వ్యాసరచన పోటీలను నిర్వహిస్తున్నారు. 'నివాసయోగ్యమైన భూగోళ పరిరక్షణ' అనే అంశంపై నిర్వహించే ఈ వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు రాష్ట్ర మంత్రులచే బహుమతులు ఇవ్వబడతాయి . మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా, ప్రజల సైంటిస్టు, మాజీ రాష్ట్రపతి డాక్టర్ అబ్దుల్ కలాం గారి పదవ వర్ధంతిని పురస్కరించుకొని జనగాం జిల్లాలో విద్యార్థులకు ఏకశిలా ఐ.టి.ఐ, గవర్నమెంట్ హాస్పిటల్ సమీపంలో, సిద్దిపేట రోడ్డు, జనగాం నందు తేదీ :24-7-2025, గురు వారం నాడు ఉదయం 10:00 గంటల నుండి 12 :00గంటల వరకు జిల్లాలోని ప్రైవేట్ మరియు గవర్నమెంట్ స్కూల్ లలో చదువుతున్న 8వ తరగతి విద్యార్థులకు మాత్రమే వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నామని లీడ్ గ్లోబల్ ఫౌండేషన్ సమన్వయకర్త డాక్టర్ పరికిపండ్ల అశోక్ తెలిపారు. వ్యాసరచన పోటీల్లో విజేతలైన విద్యార్థులకు డాక్టర్ అబ్దుల్ కలాం గారి వర్ధంతి 27- 07-2025 వ తారీఖు, ఆదివారం నాడు బాలవికాస, ఫాతిమా నగర్, కాజీపేట లో జరిగే ప్రభుత్వ కార్యక్రమంలో ప్రశంసా పత్రాలు %ఒ% బహుమతులు తెలంగాణ రాష్ట్ర మంత్రులు, కలెక్టర లు, అతిథుల చే అందజేయబడతాయని ఆయన తెలిపారు, వ్యాసరచన పోటీల్లో పాల్గొన దలచిన విద్యార్థులు ముందుగా జనగామ జిల్లా సమన్వయకర్త డాక్టర్ పిట్టల సత్యం, ఫోన్ నెంబర్ 9885950310 లలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, ఈ పోటీలకై విద్యార్థులను ప్రోత్సహించాలని, జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు ఏయిడేడ్, అన్ని పాఠశాలల యాజమాన్యాలు, మండల విద్యాశాఖ అధికారులు, జిల్లా విద్యాశాఖ అధికారిని డాక్టర్ అశోక్ పరికిపండ్ల (9989310141)కోరారు.

## శ్రీ స్వామి అమ్మవార్ల సన్నిధిలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జడ్జి



**శ్రీశైలం, జూలై 19 ( రోమింగ్ న్యూస్) :** శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్ల దర్శనార్థమై వచ్చినటువంటి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జడ్జ్ శ్రీ వై లక్ష్మణ్ రావు దంపతులు వారికి ఆలయ రాజగోపురం వద్ద ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనం గావించి అనంతరం ఆశీర్వచనం మండపం నందు ఆశీర్వచనం గావించి శ్రీ స్వామి అమ్మవార్ల శేష వస్త్రములు తీర్థ ప్రసాదములు మరియు మెమొంటోను అందజేయడం అయినది .

## స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించండి

**ప్రజలపై విద్యుత్తు భారం రద్దుచేయాలి : సిపిఎం డిమాండ్**

**శ్రీశైలం, జూలై 19 (రోమింగ్ న్యూస్) :** మార్కాపురం మండల కమిటీ సమావేశం స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో శనివారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్కే మాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ స్మార్ట్ మీటర్ల పేరుతో ప్రజలపై అదనపు భారం మోపడానికి కూటమి ప్రభుత్వం సిద్ధమవుతుందని అన్నారు. ఈపాటికే విద్యుత్ బిల్లులో ప్రజలు వాడిన విద్యుత్ కన్నా అదనపు చార్జీలను భారీగా ప్రజల నుండి వసూలు చేస్తున్నారని ఆయన అన్నారు. స్మార్ట్ మీటర్లు వల్ల విద్యుత్ మీటర్లలో లో భారీగా మార్పులు రాబోతున్నాయని, పిక్ అవర్ పేరుతో విద్యుత్ వినియోగం ఎక్కువగా ఉన్న సమయంలో అధిక బిల్లు వసూలుకు సిద్ధమవుతున్నారని అన్నారు. స్మార్ట్ మీటర్ రాష్ట్రంలో రెండు కోట్ల మీటర్లు బిగింపుకు ఆదాని కంపెనీకి కాంట్రాక్ట్ ఇచ్చారని, సుమారుగా రూ 25 వేల కోట్ల మేరకు ప్రజలపై భారం పడుతుందని, ఈ భారాన్ని ప్రజల నుంచి వసూలు చేయడానికి ప్రభుత్వం సిద్ధమవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అదాని కంపెనీ లాభం కోసం ఇటువంటి చర్యలకు పూనుకోవడాన్ని ఆయన ఖండించారు. దేశంలోని అన్ని రాష్ట్రాలలో ప్రతి ఇంటికి అదాని మీటరు బిగించాలని మోడీ ప్రభుత్వం హుకుం జారీ చేస్తే రాష్ట్రంలోని టిడిపి ప్రభుత్వం గుడ్డిగా సంతకం పెట్టి స్మార్ట్ మీటర్లు బిగించడానికి అంగీకరించిందని అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు టిడిపి స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించి, పగలగొట్టండని పిలుపునిచ్చి తీరా అధికారంలో వచ్చిన వెంటనే స్మార్ట్ మీటర్లను బిగించాలని ఆదేశాలు ఇవ్వడం మోసపూరితమని అన్నారు. స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించాలని, ప్రజలపై విద్యుత్ బారాలను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యుత్ సంస్కరణలకు, స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా ప్రజలు పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి సోమయ్య, మండల కార్యదర్శి గుమ్మ బాలనాగయ్య, పట్టణ కార్యదర్శి డీకేఎం రఫీ, ఏడుకొండలు జి రాజశేఖర్ రెడ్డి, వై పాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సురక్షిత ప్రయాణానికి 'హెల్మెట్' శ్రీరామ రక్ష

**ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య**
**యాదగిరిగుట్టలో వాహనదారులకు ఉచితంగా హెల్మెట్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య**



యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్: ద్విచక్ర వాహనదారుల సురక్షిత ప్రయాణానికి 'హెల్మెట్' శ్రీరామ రక్ష లాంటిదని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య తెలిపారు. యాదగిరిగుట్టలోని వైకుంఠ ద్వారం వద్ద సైదాపురం మాజీ సర్పంచ్ బీర్ల శంకర్ ఆర్థిక సహకారంతో.. శనివారం వాహనదారులకు 100 హెల్మెట్లను ఎమ్మెల్యే అయిలయ్య చేతుల మీదుగా ఉచితంగా పంపిణీ చేశారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ.. చాలా మంది ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించని కారణంగానే రోడ్డు ప్రమాదాల్లో మృత్యువాత పడుతున్నారని తెలిపారు. తలకు తీవ్రగాయాలు పాలై చికిత్స అందక ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలని, రోడ్డు భద్రత నియమాలను పాటించి విలువైన తమ ప్రాణాలు కాపాడుకోవాలని సూచించారు. హెల్మెట్ ధరించి సురక్షితంగా గమ్యానికి చేరాలని, ఇంటి దగ్గర తల్లితండ్రులు, భార్య, పిల్లలు ఎదురు చూస్తారనే విషయాన్ని దృష్టిలో పెట్టుకుని తప్పకుండా హెల్మెట్ ధరించాలన్నారు. రోడ్డు ప్రమాదాల్లో నమోదవుతున్న మరణాల్లో.. 70 శాతం మరణాలు హెల్మెట్ ధరించకపోవడం వల్లే జరుగుతున్నాయని పేర్కొన్నారు. హెల్మెట్ ధరించడం తలకు భారంగా భావించకుండా బాధ్యతగా గుర్తెరిగి విధిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. అనంతరం హెల్మెట్ ధరించడంతో కలిగే ప్రయోజనాలను వాహనదారులకు వివరించారు. ఈ సందర్భంగా ఉచిత హెల్మెట్ల పంపిణీకి శ్రీకారం చుట్టిన తన అన్న అయిన బీర్ల శంకర్ ను ఎమ్మెల్యే అయిలయ్య ప్రత్యేకంగా కొనియాడారు.

**ప్రతి పోలీస్ స్టేషన్ కు 100 హెల్మెట్లు - బీర్ల శంకర్**

ఆలేరు నియోజకవర్గంలోని ప్రతి పోలీస్ స్టేషన్ కు 100 హెల్మెట్లను ఉచితంగా పంపిణీ చేయడానికి శ్రీకారం చుట్టినట్లు, అందులో భాగంగానే శనివారం యాదగిరిగుట్టలో వాహనదారులకు ఉచితంగా 100 హెల్మెట్లను పంపిణీ చేసినట్లు రాష్ట్ర మాజీ సర్పంచుల ఫోరం ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్యే అయిలయ్య సోదరుడు బీర్ల శంకర్ వెల్లడించారు. యాదగిరిగుట్ట పీఎస్ తో పాటు నియోజకవర్గంలోని బొమ్మలరామారం, తుర్కపల్లి, రాజాపేట, మోటకొండూర్, ఆలేరు, ఆత్మకూర్, గుండాల మండలాల పోలీస్ స్టేషన్ లకు కూడా 100 హెల్మెట్ల చొప్పున ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. అలాగే నియోజకవర్గంలో అన్ని మండలాల జర్నలిస్టులకు సైతం హెల్మెట్లను ఫ్రీగా పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, జిల్లా నాయకుడు దుంబాల వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మంగ సత్యనారాయణ, ఏసీపీ శ్రీనివాస్ నాయిడు, రూరల్ సీఐ శంకర్ గౌడ్, ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈరసరపు యాదగిరి గౌడ్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు బిక్షపతి, వర్కింగ్ ప్రెసిడెంట్ నరసింహ, మాజీ కౌన్సిలర్ మల్లేష్ యాదవ్, మండల నాయకుడు హేమేందర్ గౌడ్, నాయకులు హరీష్, భాస్కర్, ఎండీ సలాం, నరేష్ ఉన్నారు.

## పేదరికం లేని సమాజమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం.

**రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖామాత్యులు డా. డోలా బాల వీరాంజనేయ స్వామి.**



**శ్రీశైలం, జూలై 19 ( రోమింగ్ న్యూస్ ) :** ఆర్థిక అసమానతలు లేని సమాజ నిర్మాణమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి అన్నారు.నియోజకవర్గ పరిధిలోని తర్లుపాడు మండల కేంద్రంలో శనివారం రూ.50 లక్షలతో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనాన్ని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖామాత్యులు డా. డోలా బాల వీరాంజనేయ స్వామి, స్థానిక శాసన సభ్యులు కందుల నారాయణ రెడ్డి తో కలిసి ప్రారంభోత్సం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో మంత్రి మాట్లాడుతూ ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడివుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తరువాత జిల్లాలో ఇప్పటివరకు రూ 9 కోట్ల తో 18 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను నిర్మించడం జరిగిందన్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేలా ఈ నిర్మాణాలు చేపట్టడం జరిగిందన్నారు. ఎవరికైనా గుండె నొప్పి వస్తే వెంటనే ఈసిజి తీసి అవసరమైతే రూ 40 వేల విలువ గల ఇంజెక్షన్ ను స్టేమి కార్యక్రమం కింద సంబంధిత వ్యక్తికి వేసే సదుపాయాన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో కల్పించడం జరిగిందన్నారు. ప్రజలు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎన్ టి ఆర్ వైద్య సేవల కింద చాల సేవలను అందజేయడం జరుగుతుందన్నారు. త్వరలోనే రూ 25 లక్షల వరకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచిత వైద్య సేవలు అందించేలా గొప్ప ఇన్సురెన్స్ పాలసీ ను రాష్ట్ర ప్రభుత్వం తీసుకురాబోతున్నట్లు మంత్రి తెలిపారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించేలా ఆరోగ్యాంధ్ర ప్రదేశ్, ఆనందదాయక ఆంధ్రప్రదేశ్, లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తున్నదన్నారు. ప్రజలు ఆరోగ్యంగా ఉంటె అందంగా ఉంటారన్నారు. మన ఇల్లు, మన వీధి, మన గ్రామం పరిశుభ్రంగా ఉండాలన్న లక్ష్యంతో ప్రతి నెలా 3వ శనివారం స్వచ్ఛాంధ్ర ప్రదేశ్, స్వర్ణాంధ్ర ప్రదేశ్ కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం జరుగుతున్నదన్నారు. ఈ నెల లో " ప్లాస్టిక్ కాల్యుషం అంతం " అనే అంశంతో స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించాలని ప్రభుత్వం సూచించిందని, అందుకనుగుణంగా సింగల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేలా చర్యలు తీసుకోవడం జరుగుతున్నదని, ప్రజలు కూడా సింగల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేదించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమానికి అనేక అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నదని, ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం పించన్ రూ 4 వేల కు పెంచి ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే తల్లికి వందనం కార్యక్రమం క్రింద కుటుంబంలో ఎంతమంది పిల్లలు వుంటే అంతమందికి పథకాన్ని అమలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. అలాగే దీపం పథకం కింద అర్హులైన కుటుంబాలకు 3 గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నామన్నారు. ఆర్థిక అసమానతలు, పేదరికం లేని సమాజమే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తున్నదని, అందులో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పి 4 కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. పేదలను బంగారు కుటుంబాలుగాను, వారిని అండగా నిలిచే వారిని మార్గదర్శకులుగా గుర్తించి వారిద్దరిని అనుసంధానం చేసే కార్యక్రమం పెద్ద ఎత్తున రాష్ట్ర వ్యాప్తంగా రూపుదిద్దుకోవడం హర్షణీయమన్నారు.

శాసన సభ్యులు కందుల నారాయణ రెడ్డి మాట్లాడుతూ పేదల సంక్షేమం, అభివృద్దే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తున్నదన్నారు. నేడు రాష్ట్ర ప్రభుత్వం పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేలా అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మార్కాపురం ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఐసియు యూనిట్ ను కూడా మంత్రి చేతుల మీదుగా ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. అనంతరం తర్లుపాడు మండలం, సీతానాగులవరం గ్రామంలో రూ. 25 లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్లకు మంత్రి డా. డోలా బాల వీరాంజనేయ స్వామి, శాసన సభ్యులు కందుల నారాయణ రెడ్డి తో కలసి శంఖుస్థాపన చేసారు. ఈ కార్యక్రమాల్లో తర్లుపాడు ఎంపిపీ భూలక్ష్మి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. వెంకటేశ్వర రావు, సాంఘిక సంక్షేమ శాఖ డిడి లక్ష్మా నాయక్, ఎస్ సి కార్పొరేషన్ ఈడి శ్రీ అర్జున్ నాయక్, నియోజక వర్గ పరిధిలోని వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
ఆదివారం 20 జూలై 2025





# పదవుల కోసం ఏనాడూ పార్టీ మారలేదు

- బిఆర్ఎస్ నుంచి రావడానికి అనేక కారణాలు
- ఇక నుంచి స్ట్రీట్ ఫైట్..
- హుజూరాబాద్ కార్యకర్తలతో ఈటెల రాజేందర్ వ్యాఖ్యలు



**హైదరాబాద్, జూలై 19:** హుజూరాబాద్ అనేక త్యాగాలకు అడ్డా అని బిజెపి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. హుజూరాబాద్ నుంచే అనేక పోరాటాలు చేశామన్నారు. కొందరు సామాజిక మధ్యమాల్లో తప్పుడు ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు. భారత రాష్ట్ర సమితి నుంచి బయటికి రావడానికి అనేక కారణాలు ఉన్నాయని చెప్పారు. తాను పదవుల కోసం పార్టీ మారలేదని చెప్పారు. హైదరాబాద్‌లోని శామీర్‌పేటలో హుజూరాబాద్ భాజపా కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో సీఎంగా ఉన్న కేసీఆర్‌కు నా నిర్ణయాలు మొహమాటం లేకుండా చెప్పాను. గతంలో హుజూరాబాద్ ఉపఎన్నికల్లో ప్రజల ఆత్మగౌరవం గెలిచింది. నేను అధికారంలో ఉన్నా.. ప్రతిపక్షంలో ఉన్నా.. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశా. గతంలో హుజూరాబాద్ అసెంబ్లీ ఎన్నికల్లో నా ఓటమికి చాలా మంది కుట్రలు చేశారు. ఇదే సందర్భంలో కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్‌కి పరోక్షంగా కౌంటర్ ఇచ్చారు. ఇక నుంచి అక్కడ స్ట్రీట్ ఫైట్ ఉంటుందని.. స్ట్రీట్ ఫైట్ మాత్రం ఉండదని స్పష్టం చేశారు. రాజకీయాల్లో అవమానాలు, అవహేళనలను దాటి తాను ముందుకు వచ్చానని చెప్పుకొచ్చారు. శత్రువుతో కొట్లాడవచ్చు కానీ కడుపులో కత్తులు పెట్టుకొనే వారితో పోరాటం చేయలేమని విమర్శించారు. భారతీయ జనతా పార్టీలో అన్నిరకాల అంశాలని పరిగణనలోకి తీసుకుంటారనే ఈ పార్టీలో చేరానని చెప్పుకొచ్చారు. రాజకీయాల్లో కొంతమంది ఉంటారని.. ఇతరులను ఎదగనివ్వకుండా చేయడమే వాళ్ల పని విమర్శించారు. కచ్చితంగా హుజురాబాద్ వస్తా.. మీ వెంట ఉంటానని హామీ ఇచ్చారు. తనను ఏడుసార్లు గెలిపించారని... ఎవరికీ భయపడేది లేదని రాజేందర్ స్పష్టం చేశారు. రాజకీయాల్లో చిన్న మనస్కులు, కురుస మనస్తత్వం ఉన్న వాళ్లు ఉంటారని తెలిపారు. వాళ్లు కడుపులో కత్తులు పెట్టుకొని ఉంటారుని.. అలాంటిది వారితో యుద్ధం చేయడం కష్టమే కానీ ఎదురెళ్లి నిలబడాలని చెప్పుకొచ్చారు. ఇక నుంచి హుజురాబాద్‌లో ప్రతి మండలానికి ఒక కార్యాలయం ఉంటుందని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రులు రాజశేఖర్‌రెడ్డి, రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డి ,కేసీఆర్ లాంటి వాళ్లతో తాను కొట్లాడానని గుర్తుచేశారు. సముద్రంలో తుఫాన్ వచ్చే ముందు సైలెంట్‌గా ఉంటదని చెప్పుకొచ్చారు. తన లాంటి వాళు మాట్లాడితే సమాజం రియాక్ట్ అవుతుందని.. తాను ప్రజల నుంచి వచ్చిన వాడినని, ప్రజలే తనకు న్యాయ నిర్ణేతలని ఈటెల స్పష్టం చేశారు.

# మన సంస్కృతిని కాపాడుకోవాలి

- తెలుగు వర్సిటీ ప్రతిభా పురస్కారాల్లో మంత్రి వివేక్



హైదరాబాద్, జూలై 19: మన సంస్కృతిని ను కాపాడుకోవాలని.. కల్చర్ బాగుంటేనే మంచి ఆలోచనలతో ముందుకు వెళ్తామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. శనివారం సు-రవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్శిటీలో 2024 ప్రతిభా పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి మంత్రి వివేక్ ముఖ్య అతిథిగా హాజరై.. విజేతలకు అవార్డులు ప్రదానం చేశారు. మొత్తం 12 రంగాల్లో విశేషమైన సేవలు అందించిన వారికి అవార్డులు అందజేసిన అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలుగు యూనివర్సిటీ వాళ్ళు చాలా చిన్న విషయాలను గుర్తించి అవార్డులు ఇవ్వడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడం గౌరవంగా భావిస్తున్నానని అన్నారు. మేం వీ6 ఛానెల్ పెట్టినప్పుడు ఛానెల్ లోగో ఏది పెట్టాలని చాలా ఆలోచన చేశామని.. ఎందుకంటే ఆకర్షణీయమైన లోగో ఉంటే పబ్లిక్‌తో మంచి కనెక్టవిటీ- ఏర్పడుతుందని అన్నారు. అందుకే సురవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీకి మంచి లోగో తయారు చేసినందుకు లక్క నరేందర్‌కు అభినందనలు తెలుపుతున్నానని అన్నారు. తాను ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో చదువుకున్నప్పటికీ.. రాజకీయాల వల్ల తెలుగుతో అనుబంధం పెరిగిందని చెప్పారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వాళ్ళను ఏకం చేయడానికి కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు మంత్రి వివేక్.



# సాగర్ క్రస్ట్ గేట్ల నుంచి నీరు లీక్

## గతంలో మరమ్మత్తులు చేసినా కానరాని ఫలితం

**నాగార్జునసాగర్, జూలై 19:** తాజాగా ప్రాజెక్టులోని నాలుగు క్రస్ట్ గేట్ల నుంచి నీరు లీకవుతోంది. దీంతో ఆందోళన నెలకొంది. బహుళార్ధసాధక ప్రాజెక్టు నాగార్జునసాగర్‌కు ఎగువన ఉన్న శ్రీశైలం నుంచి వస్తున్న భారీ వరదతో సాగర్ జలాశయం నిండుకుండను తలపిస్తోంది. అయితే, సాగర్ క్రస్ట్ గేట్ల ద్వారా నీరు లీకేజీ కావడంతో ముప్పు పొంచి ఉందని నిపుణులు హెచ్చరికలు చేస్తున్నారు. జలశయానికి భారీగా వరద నీరు వచ్చినప్పుడల్లా స్పిల్‌వే దెబ్బతింటూనే ఉంది. వాస్తవానికి సాగర్ గేట్ల సామర్థ్యం 20 లక్షల క్యూసెక్కులు కాగా, భారీ వరదలతో దెబ్బతిన్నచోట్ల మొదట్లో చిన్న చిన్న మరమ్మతులు చేశారు. 2009లో భారీగా వరద పోటెత్తినప్పుడు స్పిల్‌వే దెబ్బతింది. దీంతో 2010-12 లో రూ.40 కోట్లతో మరమ్మతులు చేపట్టారు. అప్పుడు జాతీయ నిర్మాణ సంస్థ (ఎన్ఏసి) సూచించిన మేరకు కాంక్రీట్ మిక్స్‌డ్ డిజైన్ ప్రకారం సిలికా ప్యూమ్, స్టీల్‌వైర్ ఫైబర్‌తో గుంతలను పూడ్చారు. ఆ ప్రాంతాల్లో ఎక్కడో ఒకచోట మినహాయిస్తే స్పిల్‌వే ఇంతవరకూ దెబ్బతినలేదు. మళ్లీ కొత్త ప్రాంతాల్లో గుంతలు పడినచోట అదే పద్ధతిలో మరమ్మతులు చేస్తే డ్యామ్‌కు భద్రత చేకూరుతుంది. 2012 లో స్పిల్‌వే భారీగా దెబ్బతింది. డ్యాం స్పిల్‌వేకు ఎం 60 కాంక్రీట్ వాడినప్పటికీ ఫలితం లేకపోయింది. ఏటా మరమ్మతులు చేస్తున్న పరిస్థితులు మెరుగుపడటం లేదు. ఆ తర్వాత 2013, 2020, 2021 సంవత్సరాల్లో వచ్చిన వరదలకు స్పిల్‌వేపై సుమారు 30 మీటర్ల లోపు భారీగుంతలు ఏర్పడ్డాయి. స్పిల్ వే మరమ్మతులకు నిధులు విడుదల చేయాలని ఇంజనీర్లు పలుమార్లు అప్పటి రాష్ట్ర ప్రభుత్వాలకు నివేదికలు పంపించారు.గుంతల పరిమాణం పెరగడంతో రాష్ట్ర ప్రభుత్వం 2022లో రూ.20 కోట్లు- మంజూరు చేసింది. నాగార్జునసాగర్ జలాశయానికి రోజుకు 5 నుంచి 7 లక్షల క్యూసెక్కుల మేర నీరు రావడంతో అధికారులు అంతే మొత్తంలో నీటిని దిగువకు విడుదల చేశారు. కోట్లాది రూపాయలు వెచ్చించి సాగర్‌కు ఏటా మరమ్మతులు చేస్తున్నా పరిస్థితులు మెరుగుపడటం లేదు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు స్పిల్ వే మరమ్మతు పనులకు సంబంధించి రూపకల్పనలో భాగంగా రూ.20 కోట్ల వ్యయంతో 2023 మార్చిలో మొదటి దశ పనులు ప్రారంభించి చివరి దశ పనులు 2023 అక్టోబర్‌లో పూర్తి చేశారు. అయితే ఈ పనులను చేపట్టిన స్వప్న కన్‌స్ట్రక్షన్ గ్రూప్ కంపెనీ గతంలో ప్రాజెక్టు క్రస్ట్ గేట్ల నుంచి నీటి విడుదల ద్వారా వరద ఉధృతికి ఏర్పడిన సుమారు 10 అడుగుల లోతు గుంతలను ఆధునిక పద్ధతుల ద్వారా పూడ్చామని, రాబోయే వరద ఉధృతికి ఈ భారీ గుంతలకు వేసిన కాంక్రీట్ చెదిరిపోకుండా ఉండడానికి విదేశాల నుంచి ప్రత్యేకంగా తెప్పించిన 'ఎం 60 గ్రేడ్ సిలికాన్ ఫైబర్ రీ ఇన్ఫోర్స్ డ్ కాంక్రీట్'ను ఉపయోగించామని తెలిపారు. గుత్తేదార్లు చేపట్టిన మరమ్మతుల్లో నాణ్యత లేకపోవడంతో వరదల్లో మళ్లీ గుంతలు ఏర్పడ్డాయి. నిర్లక్ష్యమే ఇందుకు ప్రధాన కారణంగా కనిపిస్తోంది. గుత్తేదార్లు నిర్మాణంలో నాణ్యత లోపాలు సాగునీటి ప్రాజెక్టుల భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తున్నాయి. ప్రతి ఏటా ప్రవాహ ఉధృతికి అవి పెద్దవై పోతున్నాయి. వీటిని ఉపేక్షిస్తే సాగర్ భద్రతకు ముప్పు అని ఇంజినీర్లు చెబుతున్నారు. తాజాగా ప్రాజెక్టులోని నాలుగు క్రస్ట్ గేట్ల నుంచి నీరు లీకవుతోంది. సాగర్ ప్రాజెక్టుకు మొత్తం 26 క్రస్ట్ గేట్లు- ఉన్నాయి. వాటిలో 8, 23, 24, 25వ నంబర్ క్రస్ట్ గేట్ల నుంచి వరద బయటకు వస్తోంది. నాలుగు గేట్లకు రబ్బర్ సీల్ నీరు కిందికి వెళ్తోంది. ఇలా ప్రతిరోజూ 70 క్యూసెక్కుల నీరు లీకవుతున్నట్లు- తెలుస్తోంది. అయితే మేలోనే ఆ గేట్లకు అధికారులు మరమ్మతులు చేశారు. అయినప్పటికీ నీరు లీకవుతుండటం పట్ల నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# ఉరేసుకుని గురుకుల విద్యార్థి ఆత్మహత్య



**నిజామాబాద్, జూలై 19:** ఆర్మూర్ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలో ఇంటర్ రెండవ సంవత్సరం (బైపిసి) చదువుతున్న విద్యార్థి గడ్డం సంతోష్ శనివారం చెట్టుకు ఉరివేసుకొని మృతి చెందాడు. కామారెడ్డి జిల్లా, నిజాంసాగర్ మండలం, ఆరేపల్లి గ్రామానికి చెందిన సంతోష్ ఉదయం కళాశాల ఆవరణలో నిర్వహించిన వ్యాయామంలో పాల్గొన్నాడు. కళాశాలకు వెళ్లడానికి స్నానం చేసి వస్తానని స్నేహితులతో చెప్పి టవల్ తీసుకుని కళాశాల గోడ దూకి కళాశాల గ్రౌండ్ వెనుక గల చెట్టు-కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని సహచర విద్యార్థులు తెలిపారు. పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వ హాస్పిటల్‌కు తరలించారు. విద్యార్థుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు కొనసాగిస్తున్నామని ఎస్‌హెచ్ఓ సత్యనారాయణ గౌడ్ తెలిపారు. విద్యార్థి మృతికి కారణాలు తెలియరాలేదని అన్నారు.

# స్కూల్ బిల్డింగ్‌పై నుంచి పడి టెన్త్ విద్యార్థి మృతి



**హైదరాబాద్, జూలై 19:** 10వ తరగతి విద్యార్థి స్కూల్ బిల్డింగ్ పై నుంచి కిందపడి మృతి చెందాడు. ఈ విషాధ ఘటన మియాపూర్‌లోని మధుర నగర్‌లో జరిగింది. రిజ్వాన్ (15) అనే బాలుడు మధురనగర్‌లోని సెయింట్ మార్టిన్ స్కూల్‌లో 10వ తరగతి చదువుతున్నాడు. రోజుమాదిరిగానే శనివారం పాఠశాలకు వెళ్లిన రిజ్వాన్.. ప్రమాదవశాత్తూ స్కూల్ బిల్డింగ్ నాలుగో అంతస్తు నుంచి కిందపడ్డాడు. తీవ్రంగా గాయపడిన రిజ్వాన్‌ను పాఠశాల సిబ్బంది హుటాహుటిన ఆసుపత్రికి తరలించింది. గాయాల తీవ్రత ఎక్కువగా ఉండటంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ రిజ్వాన్ మరణించాడు. కుమారుడి మృతితో రిజ్వాన్ తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపించారు.మృతుడి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. రిజ్వాన్ ప్రమాదవశాత్తూ కిందపడ్డడా.. లేక మరేదైనా కారణం ఉందా అన్న కోణంలో పోలీసులు విచారిస్తున్నారు.



# నో బ్యాగ్‌డేలో ఆకట్టుకున్న విద్యార్థులు

కరీంనగర్, జూలై 19: జాతీయ విద్యావిధానంలో భాగంగా ప్రతి మూడో శనివారం నో బ్యాగ్ డే పాలసీని తీసుకొచ్చిన విషయం తెలిసందే. రోజూ కేజీలకొద్దీ బ్యాగులు మోస్తూ ఇబ్బంది పడే విద్యార్థులకు నెలలో ఒకరోజు పుస్తకాల మోత లేకుండా.. స్కూల్లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడమే దీని ఉద్దేశం. ఇందులో భాగంగా శనివారం కరీంనగర్ జిల్లాలో ప్రభుత్వ స్కూల్ లో నిర్వహించిన నో బ్యాగ్ డే కార్యక్రమం ఆకట్టుకుంది. దేశంలోని వివిధ సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించేలా స్టూడెంట్స్ చేసిన ప్రోగ్రామ్స్ ఇప్పుడు అందరి దృష్టినీ ఆకట్టుకున్నాయి. కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మల్లాపూర్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో నో బ్యాగ్ డే సందర్భంగా .. ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ కార్యక్రమం నిర్వహించారు ఉపాధ్యాయులు. ప్రతినెల మూడో శని వారం పుస్తకాల సంచులు లేకుండా స్కూలుకు వచ్చేలా నో బ్యాగ్స్ డే కార్యక్రమం ఈ పాఠశాలలో నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహించారు. హర్యాణా సంస్కృతి సంప్రదాయాలను విద్యార్థులు ప్రదర్శించారు. హర్యాణా సంప్రదాయ దుస్తులు ధరించి, జానపద నృత్యాలతో అలరించారు. హర్యాణా భాష, ఆచారాలు, ఆహారం, వేషభూషణాలపై విద్యార్థుల ఆకర్షణీయ ప్రదర్శనలు చేశారు. ఆ తర్వాత తెలంగాణ బోనాల పండుగను కూడా ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు విద్యార్థులతో పోతరాజు వేషాలు వేయించి ప్రదర్శించారు. విద్యార్థుల ప్రదర్శనలను తల్లిదండ్రులు, గ్రామస్తులు, స్థానికులు చూసి మెచ్చుకున్నారు.

# బందోబస్తు ఉప్పల్‌లో క్రికెట్ అసోసియేషన్ మీటింగ్

## అంబుడ్స్‌మెన్‌గా సురేష్ కుమార్, ఎథిక్స్ ఆఫీసర్‌గా కేసీ భాను ఎన్నిక



**హైదరాబాద్, జూలై 19:** భారీ బందోబస్తు మధ్య ఉప్పల్ స్టేడియంలో హైదరాబాద్ క్రికెట్ అసోసియేష్ జనరల్ బాడీ మీటింగ్ జరిగింది. శనివారం ఉదయం జరిగిన ఈ సమావేశంలో కొత్త అంబుడ్స్ మెన్ గా సురేష్ కుమార్, ఎథిక్స్ ఆఫీసర్ గా కేసీ భాను ఎన్నికయ్యారు. ఈ సమావేశానికి 173 క్లబ్బుల కార్యదర్శులు మాత్రమే హాజరయ్యారు. ఈ సమావేశానికి గతంలో రద్దయిన 57 క్లబ్బుల కార్యదర్శులకు అనుమతి లేదని చెప్పడంతో ఆయా కార్యదర్శులను లోపలికి వెళ్లకుండా అడ్డుకున్నారు. దీంతో ఉద్రిక్తత నెలకొంది. ఉప్పల్ స్టేడియం దగ్గర భారీ బందోబస్తు ఏర్పాటు- చేశారు. రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు ఆధ్వర్యంలో అనుమతి ఉన్న క్రికెట్ క్లబ్బుల కార్యదర్శులను మాత్రమే లోపలికి అనుమతిస్తున్నారు అయితే ఓవైపు మీటింగ్ జరుగుతుండగా అడ్డుకునేందుకు తెలంగాణ క్రికెట్ జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు అడ్డుకునేందుకు ప్రయత్నించారు. గతంలో ర్దదైన 57 క్లబ్ లను జగన్ అధ్యక్షుడు అయ్యాక తిరిగి ఎంట్రీ- ఇచ్చాయి. అయితే ఈ క్లబ్బులను ఈ 57 క్లబ్ లను యాక్టింగ్ ఐఈఆ ప్రెసిడెంట్ దల్జిత్ సస్పెండ్ చేశారు. దీంతో ఆఏః లో పాల్గొనేందుకు వచ్చిన 57 క్లబ్ కార్యదర్శులను లోపలకి రానువకుండా గేట్ దగ్గరే సిబ్బంది అడ్డుకున్నారు. రద్దుచేసిన క్లబ్బుల కార్యదర్శులను అనుమతించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ క్రికెట్ జాయింట్ యాక్షన్ కమిటీ- సభ్యులు ధర్నాకు దిగారు. దీంతో ఉప్పల్ స్టేడియం దగ్గర ఉద్రికత్త నెలకొంది. మాజీ తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ- చైర్మన్ అల్లిపురం వెంకటేశ్వర రెడ్డిని పోలీసులు అరెస్టు చేశారు. ఇటీవల హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ లో అక్రమాలు జరిగాయని తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ఫిర్యాదు చేయడంతో రంగంలోకి దిగిన సీఐడీ హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్మోహన్ రావుతోపాటు- -టె-జరర్ శ్రీనివాస్ రావు, సీఈఓ సునీల్ కంటే, శ్రీచక్ర క్రికెట్ క్లబ్ జనరల్ సెక్రటరీ రాజేందర్ యాదవ్, శ్రీచక్ర క్రికెట్ క్లబ్ అధ్యక్షురాలు కవితలను సీఐడీ అరెస్టు చేసింది. ఈ క్రమంలో జగన్మోహన్ రావుతోపాటు- నిందితులకు మల్కాజిగిరీ కోర్టు పన్నెండు రోజుల రిమాండ్ విధించింది. ఇక ఈ అక్రమాల కేసులో రాజకీయ నాయకుల ప్రమేయంపై కూడా విచారణ జరపాలని తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ఇటీ-వల మరోసారి సీఐడీకి ఫిర్యాదు చేసింది. ఈ సందర్భంగా మాజీ మంత్రి కేటీ-ఆర్, ఎమ్మెల్సీ కవిత పేర్లను సీఐడీకి ఇచ్చిన ఫిర్యాదులో టీసీఏ ప్రస్తావించడం గమనార్హం. బీసీసీఐ నుంచి వచ్చే నిధులను మళ్లించారంటూ టీసీఏ ఆరోపించింది.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
ఆదివారం 20 జూలై 2025






# మాయమవుతున్న మానవ విలువలు!

మాయమవుతున్నడమ్మా..మనిషన్న వాడు అన్న చందంగా మన సమాజాం తయారయ్యింది. హత్యలు, హత్యాచారాలు, అకృత్యాలు నిత్యకృత్యం అయ్యాయి. అమ్మాయిలు కనిపిస్తే అత్యాచారం చేసి చంపేస్తున్నారు. కాలేజీలకు వెళ్లాలంటేనే భయంకర పరిస్థితులు ఉన్నాయి. తోటి విద్యార్థి లేదా పాఠాలు చెప్పే టీచర్లు ఎవరు కాటేస్తారో తెలియని పరిస్థితి ఉంది. అత్యాచారంతో పాటు ఏకంగా హత్యలు చేసేస్తు న్నారు. ప్రతిఘటించినా కిరాతకంగా చంపేస్తున్నారు. మృగాళ్ల రాక్షసప్రవృత్తి మితిమీరి పోతోంది. భర్తలను చంపే భార్య..భార్యలను చంపే భర్తలు..ప్రేమ పేరుతో చంపే కుర్రాళ్లు..ఒంటరిగా వెళ్ళిన అమ్మాయిని కాపుకాసి ఎత్తుకెళ్లు హత్యాచారం చేయడం వంటివన్నీ నిత్యం చూస్తున్నాం. ఉపాధ్యాయ విద్యార్థిని పట్ల ఓ అధ్యాపకుడే వేధింపులకు పాల్పడితే..; కళాశాలకు వెళ్లిన విద్యార్థిని విగతజీవిగా తుప్పల్లో పడి ఉంటే.. మహిళలకు ఇంకేం భద్రత ఉన్నట్లు.. భర్తలను వదించుకునే భార్యల క్రమసంఖ్య పెరుగు తోంది. ప్రియుడి మోజుల చంపేవారు కొందరు.. ప్రియురాలి కోసం భార్యలను వదిలించుకునే వారు మరికొందరు... ఆస్తుల పంచాయితీల్లో అన్నాతమ్ములమనే భావన పోతోంది. అన్నను తమ్ముడు చంపడమో.. తమ్ముడిని అన్నను చంపడమో మామూలు విషయం అయ్యింది. మద్యానికి బానిసలై తల్లిదండ్రులను కడతేరు–స్తున్నారు. తల్లులను, తండ్రులను కడతేర్చడానికి వెనకాడడం లేదు. ఇలా దేశంలో ఎక్కడ చూసినా రోజుకు డజన్ల కొద్దీ సంఘటనలు వినాల్సి వస్తోంది. పోలీసులు అన్నా..జైలు అన్నా భయం లేకుండా పోతోంది. కొన్ని రోజులు జైలుకు వెళ్లి వద్దాంలే అన్న ధోరణి కనిపిస్తోంది. జైలుకు వెళతామన్న జ్ఞానం లేకుండా కడతేరు స్తున్నారు. ఇక అత్యాచార ఘటనలకు అడ్డూ అదుపు లేకుండా పోతోంది. ఇటీవల హైదరాబాద్‌లో ఓ కూతరు ప్రియుడితో కలసి తల్లిని హత్య చేయించింది. వరంగల్‌లో ప్రియురాలు మోజులో పడి భార్యను నిర్లక్ష్యం చేయడంతో ఇటీవల ఓ డెంటిస్ట్ ఆత్మహత్య చేసుకుంది. ఇలా ఒకటనికాదు..వందలకొద్దీ అనేక ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. సమాజంలో పడిపోతున్న విలువలు, పెరుగుతున్న విష సంస్కృతికి నిదర్శనంగా నిలుస్తున్నాయి. కోల్‌కతాలో వరుస హత్యాచార ఘటనలు.. ఆందోళన కలిగించాయి. కోల్‌కత్తా లాకాలేజీ విద్యార్థినిపై సహ విద్యార్థుల అత్యాచారం,ఐఐఎం విద్యార్థినిపై కళాశాల హాస్టల్లోనే అఘాయిత్యం జరిగాయి. బెంగాల్‌లో అధికార పార్టీకి చెందిన విద్యార్థి సంఘం నాయకులు ఈ దుర్మార్గం వెనుక ఉన్నారని వార్తలు వచ్చాయి. గతేడాది ఆగస్టు 9వ తేదీన కోల్‌కతాలోని ఆర్‌జి కర్ హాస్పటల్లో జూనియర్ డాక్టర్ అత్యాచారానికి, హత్యకు గురి కావడం దేశవ్యాప్త ఆందోళనలకు దారి తీసింది. జాతీయ నేర నివారణ విభాగం గణాంకాల ప్రకారం.. దేశంలో రోజుకు 86 అత్యాచారాలు నమోదవుతున్నాయి. ఇందులో 90 శాతం దారుణాలు తెలిసిన వ్యక్తుల ద్వారానే జరుగు తుండడం గమనార్హం. బాధితుల్లో 10 శాతం మంది 18ఏళ్ల లోపు వారు కాగా, 66శాతం మంది 18–30 ఏళ్ల లోపువారు. దేశంలోని పలు ప్రాంతాల్లో జరుగుతున్న హత్యాచార ఘటనలు ఆందోళన కలిగిస్తున్నారు. దేశంలో,రాష్ట్రంలో విద్యార్థినులపై జరుగుతున్న దారుణాలు ఆందోళన కలిగిస్తున్నాయి. సామాజికంగా, శాంతిభద్రతల పరంగా మన వెనుక బాటుతనాన్ని, పాలకుల నిర్లక్ష్య, నిర్లిప్త ధోరణులను ఎత్తి చూపుతు న్నాయి. చదువుకునే చోట విద్యార్థినులకు తగిన భద్రత కరువైన సంఘటనలు ఇటీవల అనేకం వెలుగు చూశాయి. విద్యా నైపుణ్యాలను అందించి, వికాసానికి తోడ్పాడాల్సిన విద్యాలయ ప్రాంగణాలు కూడా అమ్మాయిల పట్ల అభద్రతా వలయాలుగా మారటం విచారకరం. ఒడిశాలో బిఇడి విద్యార్థిని ... తనపై లైంగిక వేధింపులకు పాల్పడుతున్న అధ్యాపకుడి మీద ఫిర్యాదు చేసినా యాజమాన్యం పట్టించుకోకపోవడం దారుణం. బాధితురాలి ఆవేదనపై సంబంధిత అధికారులు, పోలీసులు తగు విధంగా స్పందించనప్పుడు – అది వేధించేవాడికి మరింత బలమవుతుంది. ధైర్యాన్ని కూడగట్టుకొని ఫిర్యాదు చేసిన బాధితురాలి ఆత్మస్థయిరాన్ని దెబ్బ తీస్తుంది.ఈ దుస్థితే భవిష్యత్తు లో ఉపాధ్యాయినిగా ఎదగాల్సిన విద్యార్థిని బలన్మరణానికి దారి తీసింది. ఫిర్యాదు చేసినప్పుడు స్పందించని కళాశాల యాజమాన్యంపైనా, అధికారుల పైనా ఒడిశాలో పెద్దఎత్తున నిరసన వ్యక్తమవు తోంది. విద్యార్థి సంఘాలు గురువారం రాష్ట్ర బంద్ పాటించాయి. కడప జిల్లా పొద్దుటూరుకు చెందిన ఇంటర్ విద్యార్థిని కళాశాలకు వెళ్లి, గండికోటలో అనుమానాస్పద స్థితిలో విగతజీవిగా కనిపించింది. ఏం జరిగిందో పోలీసు దర్యాప్తులో తేలాల్సి ఉంది. కొద్ది రోజుల క్రితం కాకినాడ రంగరాయ వైద్య కళాశాలలో పారా మెడికల్ విద్యార్థినులు... తమను ల్యాబ్ అసిస్టెంటు, మరో ముగ్గురు సిబ్బంది లైంగిక వేధింపులకు గురి చేస్తున్నట్టు ఫిర్యాదు చేశారు. ఏలూరులోని స్పోర్ట్స్ అథారిటీ– ఆఫ్ ఇండియా కేంద్రంలో క్రీడాకారిణుల పట్ల కోచ్‌లు లైంగిక వేధింపులకు పాల్పడినట్టు– గత నెలలో వచ్చిన వార్తలు సంచలనం కలిగించాయి. చదువుకున్న చోట, శిక్షణ పొందుతున్న చోట విద్యార్థినులకు రక్షణ లేకపోవటం అత్యంత విచారకరం. తమ మాట వినకుంటే భవిష్యత్తుకు నష్టం కలిగిస్తామన్న బెదిరింపులతో కొంతమంది శిక్షకులు, అధ్యాపకులు, సిబ్బంది వికృత చేష్టలకు పాల్పడడం నిత్య కృత్యంగా మారుతోంది. ఇలాంటి వాటిపై కొద్దిపాటి సమాచారం తమ దృష్టికి వచ్చినా యాజమాన్యాలూ, అధికారులూ తక్షణ చర్యలు తీసుకోవాలి. ఏ పేరుతో ఆలస్యం చేసినా అది దుర్మార్గుల దుశ్చేష్టలకు ఊతమిచ్చినట్టే అవుతుంది. అలాగే, నేర నిరూపణ చేయటంలోనూ పోలీసు యంత్రాంగం తరచూ విఫలమ వుతోంది. సంచలనం కలిగించిన ఆయేషా, రిషితేశ్వరి ఉదంతాలు రెంటిలోనూ నిందితులకు శిక్ష పడలేదు. దర్యాప్తులో చోటు– చేసుకునే వైఫల్యాలు కూడా నేర ప్రవర్తకులకు పరోక్ష ధైర్యాన్నిస్తాయి. ఈ విష సంస్కృతికి అడ్డుకట్ట వేయాలంటే కఠిన శిక్షలు విధాల్సిందే. మరణశిక్షలకు సైతం వెనకాడరాదు. అలాగే చిన్నిప్పటి నుంచే విలువలతో కూడా పాఠ్యాం శాలు బోధించాలి. మన కుటంబ వ్యవస్థ గురించి బోధనలు జరగాలి. హితోపదేశాలకు సంబంధించిన పాఠాలు చెప్పాలి. మొక్కై వంగనిది మానై వంగునా అన్నట్లుగా మన పాఠ్యాంశాలను మార్చుకోవాల్సి ఉంది. ఉరుకులు పరుగుల జీవితంలో పిల్లల నడవడిని తల్లదండ్రులు పట్టించుకోవడం లేదు. మళ్లీ మన విద్యావిధానం, విలువలు, సంస్కృతి తదితర అంశాలనో బోధనగా చేర్చి మార్పునకు కృషిచేయాల్సి ఉంది. సమాజాంలో టీచర్లు ముందుగా మారాలి. రాజకీయ నాయకులు, మేధావులు ఉత్తమ విద్యావిధానం కోసం పాటుపడాలి. అప్పుడే కొంతయినా మార్పు రాగలదు.

# అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై దుమారం

- పైలట్ ఆత్మహత్యే కారణమంటూ అమెరికన్ మీడియా కథనాలు
- మండిపడుతూ లీగల్ నోటీసులు పంపిన పైలట సంఘాలు



**న్యూఢిల్లీ, జూలై 19:** అహ్మదాబాద్ విమాన ప్రమాదానికి పైలట్‌నే కారణమంటూ అంతర్జాతీయ మీడియా ఊదరగొట్టింది. పైలట్ ఆత్మహత్య చేసుకోవడం వల్లే ఎయిరిండియా బోయింగ్ విమానం కూలిపోయిందంటూ వార్తలు వండి వార్చాయి. అయితే ఈ కథనాలను మొదటి నుంచి పైలట్ సంఘాలు ఖండిస్తూనే ఉన్నాయి. తుది రిపోర్ట్ రాక ముందే ఎలా తప్పుడు కథనాలు ప్రసారం చేస్తారంటూ యూనియన్లు మండిపడ్డాయి. తాజాగా ది వాల్ స్ట్రీట్ జర్నల్, రాయిటర్స్‌లకు పైలట్ సంఘాలు లీగల్ నోటీసులు పంపించాయి. తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశాయి. పాశ్చాత్య మీడియాతో ప్రాథమిక నివేదికను తప్పుగా అర్థం చేసుకుందని పైలట్ సంఘాలు ధ్వజమెత్తాయి. ఇదిలా ఉంటే మీడియా కథనాలను అమెరికా దర్యాప్తు సంస్థ ఎన్‌టీఎస్‌బీ కూడా తీవ్రంగా ఖండించింది. ఊహాజనిత కథనాలు ప్రసారం చేస్తున్నారంటూ కొట్టిపారేసింది. ఈ నేపథ్యంలో పైలట్ సంఘాలు మండిపడుతున్నాయి. అంతర్జాతీయ మీడియా క్షమాపణ చెప్పాలని యూనియన్లు కోరారు. ఈ మేరకు ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ పైలట్స్ ది వాల్ స్ట్రీట్ జర్నల్, రాయిటర్స్‌లకు లీగల్ నోటీసు జారీ చేసింది. కాక్‌పిట్ వాయిస్ రికార్డింగ్‌లో.. పైలట్‌ల్లో ఒకరు మరొకరిని ఎందుకు కట్–ఆఫ్ చేశావని అడుగుతున్నట్లు వినబడింది. మరొక పైలట్ తాను అలా చేయలేదని ప్రతిస్పందించాడు అని ప్రాథమిక నివేదిక తెలిపింది. అయితే విమానంలో 11ఎ దగ్గర కూర్చున్న ప్రయాణీకుడు విశ్వాష్‌కుమార్ రమేష్ ప్రాణాలతో బయటపడ్డాడు. అతడు దర్యాప్తు అధికారులతో మాట్లాడుతూ.. విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే పెద్ద శబ్దం రావడంతో ఆగిపోయిందని చెప్పాడు. ఆకుపచ్చ, తెలుపు లైట్లు– మిణుకుమిణుకుమంటున్నాయని పేర్కొన్నాడు. క్రాష్ కాకుండా చూసేందుకు పైలట్లు– తీవ్ర ప్రయత్నాలు చేసినట్లు–గా రమేష్ తెలిపాడు. కానీ అంతలోనే కూలిపోయిందని చెప్పాడు. ఇక విమానం కూలిపోక ముందు కేవలం 625 అడుగుల ఎత్తులోనే ఉంది. అదే 3,600–4,900 అడుగుల ఎత్తులో ఉంటే మాత్రం విమానం ప్రమాదానికి గురి కాకుండా నియంత్రించొచ్చు. అందువల్లే పైలట్లకు సాధ్యం కాలేదు. జూన్ 12న అహ్మదాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి ఎయిరిండియా విమానం లండన్‌కు బయల్దేరింది. టేకాఫ్ అయిన కొన్ని సెకన్లకే విమానం సమీపంలోని హాస్టల్‌పై కూలిపోయింది. ఒక్కరు మినహా 241 మంది చనిపోయారు.హాస్టల్‌లో మెడికోలు కూడా చనిపోయారు. ఇలా మొత్తం 271 మంది ప్రాణాలు కోల్పోయారు. మృతుల కుటుంబాలకు ఎయిరిండియా రూ.కోటి పరిహారం అందించింది.

# అక్రమ సంబంధంతో భర్తను కడతేర్చిన భార్య

## ఢిల్లీలో వెలుగుచూసిన మరో ఘటన

**న్యూఢిల్లీ,జూలై19:** ఇష్టంలేని పెళ్లిళ్లు, అక్రమ సంబంధాలు, అత్తింటిలో వేధింపులు వంటి కారణాలతో భార్యలు భర్తలను అడ్డు తొలిగించుకుంటున్న ఘటనలు వరుసగా వెలుగు చూస్తున్నాయి. తాజాగా దిల్లీలో ఇలాంటి హత్యే ఒకటి జరిగింది. మృతుడి కజిన్‌తో కలిసి నిందితురాలు ఈ దారుణానికి ఒడిగట్టింది. దిల్లీకి చెందిన సుస్మిత జులై 13న తన భర్త కరణ్‌దేవ్(36)కు కరెంట్ షాక్ తగిలిందని ఆసుపత్రికి తీసుకొచ్చింది. అతడిని పరిశీలించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు ధ్రువీకరించారు. ప్రమాదమని నమ్మిన కరణ్ కుటుంబసభ్యులు పోస్ట్‌మార్టం అవసరం లేదని చెప్పారు. కానీ, ఈ కేసులో సుస్మిత, మృతుడి బంధువు రాహుల్ తీరుపై అనుమానం వచ్చిన పోలీసులు మృతదేహాన్ని శవపరీక్షకు తరలించారు. అటు కరణ్ సోదరుడికి కూడా అనుమానం వచ్చి సుస్మిత ఇన్‌స్టా చాటింగ్‌ను పరిశీలించాడు. అందులో ఆమె రాహుల్‌తో మర్డర్ ప్లాన్ గురించి చర్చించి నట్లు గుర్తించిన అతడు వెంటనే పోలీసులకు సమాచారమిచ్చాడు. కరణ్ అడ్డు తొలగించుకునేందుకు తొలుత నిందితులు భోజనంలో నిద్ర మాత్రలు ఇచ్చారు. తర్వాత అతడు స్పృహ కోల్పోయే వరకు ఎదురుచూశారు. మోతాదుకు మించి నిద్ర మాత్రలు వేసుకుంటే.. ఎంతసేపటిలో మరణం సంభవిస్తుందో కూడా వారు నెట్‌లో వెతికారు. ఆ మాత్రలు తీసుకున్నా కరణ్ ఊపిరి ఆగకపోవడంతో.. ప్రమాదంగా చిత్రీకరించేందుకు కరెంట్ షాక్ ఇచ్చారు. చాటింగ్ ద్వారా వెల్లడైన ఈ వివరాల ఆధారంగా పోలీసులు నిందితులను కస్టడీలోకి తీసుకున్నారు. దర్యాప్తులో ఆమె



నేరాన్ని అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు. కరణ్ తనను డబ్బు కోసం వేధించేవాడని, దాంతో తాను తీవ్ర మనోవేదనకు గురయ్యానని ఆమె వెల్లడించింది. ఘటనపై పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది.

# చురుకుగా నైరుతి రుతుపవనాలు


## తెలంగాణలో పలుచోట్ల వర్షాలు

హైదరాబాద్, జూలై 19: నైరుతి రుతు పవనాల ప్రభావంతో తెలంగాణలో రానున్న రెండ్రోజులు భారీ వర్షం కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణకేంద్రం సంచాలకురాలు కె.నాగరత్న తెలిపారు. అదేవిధంగా రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో మరో ఐదురోజులపాటు– మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందన్నారు. ఈ ఐదు రోజులు ఎల్లో అలర్ట్, మూడో రోజు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసినట్లు చెప్పారు. తెలంగాణలోని వికారాబాద్, రంగారెడ్డి, ములుగు, భద్రాద్రి, జయశంకర్, జిల్లాలకు భారీ వర్ష సూచన ఉన్నట్లు తెలిపారు. ఈ ఏడాది షెడ్యూల్ కంటే ముందుగానే నైరుతి రుతుపవనాలు రాష్ట్రంలోకి ప్రవేశించినప్పటికీ ఆశించిన వర్షాలు కురవలేదు. ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో రైతులు విత్తనాలు వేసి వర్షం కోసం ఎదురుచూశారు. వర్షాలు కురవాలని పూజలు చేశారు. ఎట్టకేలకు వరుణ దేవుడు కరుణించాడు. తెలంగాణలో కుండపోత వానలు కురుస్తున్నాయి. శుక్రవారం అత్యధిక వర్షపాతం నమైదైంది. ఆకాశానికి చిల్లుపడినట్లుగా కుండపోత వానలు కురిశాయి. రోడ్లు కాలువలను తలపించాయి. లోతట్టు– ప్రాంతాలు జలమయమయ్యాయి. చెరువులు, కుంటలు జలకళను సంతరించుకుంటున్నాయి. ఈ క్రమంలో వాతావరణ శాఖ గుడ్ న్యూస్ అందించింది. తెలంగాణలో ఇక విస్తారంగా వర్షాలు కురుస్తాయని తెలిపింది. నైరుతి రుతుపవనాలు తిరిగి యాక్టివ్ అయినట్లు– తెలిపింది. మరో రుతుపవన ద్రోణి ఏర్పడే అవకాశం ఉందని.. మరో ద్రోణి ఏర్పడితే భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. రాబోయే నాలుగు రోజుల పాటు– తెలంగాణ వ్యాప్తంగా వర్షాలు కురువనున్నట్లు– తెలిపింది. ఈశాన్య బంగాళాఖాతంలో కొనసాగుతున్న రుతుపవన ద్రోణి.. దక్షిణ కోస్తా మీదుగా కొనసాగుతున్న ఉపరితల చక్రవహాక ఆవర్తనం.. నేడు తెలంగాణ తీరానికి దగ్గరగా ద్రోణి.. దక్షిణ తెలంగాణ జిల్లాల్లో నేడు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు తెలిపింది. భారీ వర్షాలు కురిసే అవకాశం.. ఉండడంతో హైదరాబాదీలు అలెర్ట్ గా ఉండాలని ఐఎండీ సూచన.. జీహెచ్‌ఎంసీ.. డీఆర్‌ఎఫ్ తో పాటు– సంబంధిత అధికారులను అలెర్ట్ చేసింది.

## భారీ వర్షాలతో అప్రమత్తంగా ఉండాలి

### హైదరాబాద్ వాసులకు మంత్రి పొన్నం సూచన

**సిద్ధిపేట, జూలై 19:** హైదరాబాద్‌లో కురుస్తున్న భారీ వర్షాల దృష్ట్యా లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. జిహెచ్‌ఎంసి విభాగం ప్రత్యేక చర్యలు తీసుకుందని అన్నారు. హైదరాబాద్‌లో వర్షాలపై స్వయంగా ముఖ్యమంత్రి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. లోతట్టు ప్రాంతాలలో ఎక్కడైనా ఇబ్బందుల ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఇప్పటికే జీహెచ్‌ఎంసీ కమిషనర్, జిల్లా కలెక్టర్, హైడ్రా కమిషనర్, పోలీస్ కమిషనర్, వాటర్ వర్క్, ఇతర అధికారులను అప్రమత్తం చేసినట్లు– చెప్పారు. సిద్ధిపేట జిల్లా హుస్నాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 25 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను జాప్యం లేకుండా త్వరితగతిన అందించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.





# హైదరాబాద్‌లో పలు ప్రాంతాల్లో వర్షం

## రోడ్లన్నీ జలమయంతో వాహనాదారుల ఇక్కట్లు

## నైఋుతి ప్రభావంతో భారీ వర్షాలకు అవకాశం

**హైదరాబాద్, జూలై 19:** హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో శనివారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. దీంతో రహదారులు జలమయం అయ్యాయి. జవహర్‌నగర్‌లో రోడ్లపై భారీగా వరద ప్రవహిస్తోంది. శ్రీవేంకటేశ్వర కాలనీని వరద నీరు ముంచెత్తింది. దీంతో ప్రజలు ఇళ్ల నుంచి బయటకు వెళ్లలేక ఇబ్బందులు పడ్డారు. ముఖ్యంగా గ్రేటర్ పరిధిలో మరోసారి కుండపోతగా వర్షం కురిసింది. జీడిమెట్ల, కొంపల్లి, సుచిత్ర, బాలానగర్, బోయినపల్లి, ఆల్వాల్, మల్కాజ్‌గిరి, మౌలాలి, బేగంపేట్, మలక్‌పేట్, చార్మినార్, ముషీరాబాద్, అబిడ్స్, కోటి, హిమాయత్ నగర్, కాచిగూడ, లక్డీకాపూల్, ఖైరతాబాద్, అమీర్ పేట్, అశోక్ నగర్, సికింద్రాబాద్, ఉప్పల్, ముషీరాబాద్, బంజారాహిల్స్, ఓయూ, తార్నాక, నాచారం, మల్లాపూర్, హబ్సిగూడ, కొత్తపేట, హయత్ నగర్, వనస్థలిపురం, ఎల్‌బీ నగర్, దిల్‌స–ుఖ్‌నగర్, చంపాపేట, సరూర్‌నగర్, గాజుల రామారం, కుత్బుల్లాపూర్, నిజాంపేట్, మియాపూర్, లింగంపల్లి, బాచుపల్లి, హాఫీజ్‌పేట్, ఈసీఐఎల్, కప్రా, నేరేడ్‌మెట్, విద్యానగర్, నల్లకుంట తదితర ప్రాంతాల్లో వాన దంచికొట్టింది. తీవ్ర వర్షం కారణంగా రోడ్లన్నీ జలమయం అయ్యాయి. ఆఫీసు నుంచి ఇళ్లకు వెళ్లే –టైమ్ కావడంతో పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు–న్నారు. రానున్న రెండు గంటల్లో నగరంలో పలు చోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన భారీవర్షం కురిసే అవకాశముందని ఏఐఃఈ పేర్కొంది. ప్రజలు ఇళ్ల నుంచి బయటకురాకూడదని.. ముఖ్యంగా వరదనీటితో నిండిన ప్రాంతాల్లో తిరగకూడదని హెచ్చరించింది. వర్షాల కారణంగా ఏమైన సమస్యలు తలెత్తితే వెంటనే 040–29555500, 9000113667 టోల్ ఫ్రీ నెంబర్లు కాల్ చేయాలని సూచించింది.



# ఆసియా కప్ 2025 నుంచి వైదొలగాలని భారత్ నిర్ణయం?



మరికొద్ది నెలల్లో జరగబోయే ఆసియా కప్‌పై ఉత్కంఠ నెలకొంది. జులై 24న బంగ్లాదేశ్ రాజధాని ఢాకాలో జరగనున్న ఆసియా క్రికెట్ కౌన్సిల్ (ఏసీసీ) వార్షిక సర్వసభ్య సమావేశానికి వ్యతిరేకంగా బీసీసీఐ కీలక నిర్ణయం తీసుకున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. బంగ్లాలో నెలకొన్న రాజకీయ అనిశ్చితి పరిస్థితులు, ఆ దేశంతో భారత్ సంబంధాలు అంతత మాత్రంగా ఉన్న నేపథ్యంలో ఏసీసీ సమావేశం వేదికను మార్చాలని బీసీసీఐ డిమాండ్ చేసినట్లు తెలుస్తోంది. ఒకవేళ ఏసీసీ సమావేశ వేదికను ఢాకా నుంచి మార్చకపోతే ఆ మీటింగ్?లో ఆమోదించిన ఏ తీర్మానాన్ని అయినా బహిష్కరిస్తామని భారత క్రికెట్ బోర్డు స్పష్టం చేసినట్లు వార్తలు వస్తున్నాయి. దీంతో ఆసియా కప్ జరగడంపై సందిగ్ధం నెలకొంది. బంగ్లాదేశ్‌లోని ఢాకాలో ఆసియా క్రికెట్ కౌన్సిల్ (ఏసీసీ) వార్షిక సర్వసభ్య సమావేశం జులై 24 న జరగనుంది. అక్కడ జరగబోయే ఏసీసీ మీటింగ్ హాజరుకామని ఇదివరకే భారత్ సమాచారం ఇచ్చినట్లు తెలుస్తోంది. ఇప్పటికే బంగ్లాదేశ్‌తో భారత్ వన్డే, టీ20 సిరీస్‌లను బీసీసీఐ వాయిదా వేసింది. 2026 సెప్టెంబర్ నాటికి పోస్ట్?పోన్ చేసింది. అంతర్జాతీయ షెడ్యూల్ కఠినంగా ఉండటంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. కానీ బంగ్లాలో రాజకీయ అనిశ్చితి కారణంగా ఆటగాళ్ల భద్రత కోసమే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. కాగా, ఆసియా క్రికెట్ కౌన్సిల్?కి పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) ఛైర్మన్, ఆ దేశ మంత్రి మొహ్సిన్ నఖ్వీ నేతృత్వం వహిస్తున్నారు. ఆ ఏసీసీ సమావేశం విషయంలో భారత్ పై ఒత్తిడి తీసుకురావడానికి మొహ్సిన్ నఖ్వీ ప్రయత్నిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇప్పటికే ఏసీసీ వేదికను మార్చమని బీసీసీఐ కోరిందని, ఇంకా ఆయన స్పందన రాలేదని సమాచారం.”ఏసీసీ సమావేశ వేదిక ఢాకా నుంచి మారితేనే ఆసియా కప్ జరుగుతుంది. ఏసీసీ ఛైర్మన్ మొహ్సిన్ నఖ్వీ సమావేశం కోసం భారత్‌పై అనవసరమైన ఒత్తిడి తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నారు. వేదికను మార్చమని ఇప్పటికే కోరాం. కానీ ఎటువంటి స్పందన రాలేదు. మొహ్సిన్ నఖ్వీ ఢాకాలో సమావేశాన్ని కొనసాగిస్తే అందులో తీసుకున్న ఏ నిర్ణయాన్నైనా బీసీసీఐ బహిష్కరిస్తుంది” అని బీసీసీఐ వర్గాలు పేర్కొన్నాయి. షెడ్యూల్ ప్రకారం ఈ ఏడాది సెప్టెంబర్లో ఆసియా కప్ జరగాల్సి ఉంది. ఈ టోర్నీ నిర్వహించే హక్కులు భారత్‌కు దక్కాయి. ఏసీసీ ఇంకా టోర్నమెంట్ షెడ్యూల్ లేదా వేదికను ప్రకటించలేదు. 2023లో పాక్‌లో ఆసియా కప్ ఆడేందుకు భారత్ వెళ్లలేదు. అప్పుడు భారత్ ఆడే మ్యాచ్‌లు తటస్థ వేదికైన శ్రీలంకలో జరిగాయి. ఈ ఏడాది ప్రారంభంలో జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీ కూడా తటస్థ వేదికైన దుబాయ్?లో జరిగింది. పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్‌తో భారత్, పాకిస్థాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న క్రమంలో బీసీసీఐ కీలక నిర్ణయం తీసుకున్నట్లు కథనాలు వెలువడ్డాయి. ఆసియా కప్ టోర్నీ నుంచి వైదొలగాలని బీసీసీఐ నిర్ణయించినట్లు వార్తలు వచ్చాయి. బీసీసీఐ వర్గాలను ఉటంకిస్తూ పలు ఆంగ్ల మీడియా సంస్థలు కథనాలు పేర్కొన్నాయి. దీనిపై ఇప్పటికే ఆసియా క్రికెట్ మండలి (ఏసీసీ)కి భారత బోర్డు సమాచారం ఇచ్చినట్లు సదరు కథనాలు వెల్లడించాయి. తద్వారా ఈ ఏడాది సెప్టెంబరులో జరిగే పురుషుల ఆసియా కప్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ అయిన భారత జట్టు ఆడే అవకాశాలు లేనట్లు స్పష్టం చేశాయి. ఇక, మహిళల ఎమర్జింగ్ టీమ్స్ ఆసియా కప్ నుంచి కూడా వైదొలగాలని బీసీసీఐ నిర్ణయించినట్లు కథనాలు వచ్చాయి. ఈ క్రమంలో ఈ వార్తలపై బీసీసీఐ సెక్రటరీ దేవజిత్ సైకియా వివరణ ఇచ్చారు. ఈ ఊహాగానాలను ఖండించారు. ఆసియా కప్, ఉమెన్స్ ఎమర్జింగ్ టీమ్స్ ఆసియా కప్?లో పాల్గొనకూడదని బీసీసీఐ నిర్ణయించినట్లు కొన్ని వార్తా నివేదికలు తమ దృష్టికి వచ్చాయన్నారు. అలాంటి వార్తల్లో ఎలాంటి నిజం లేదని తెలిపారు. ఏసీసీ ఈవెంట్?లకు సంబంధించి బీసీసీఐ ఎటువంటి చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు. ఈ వార్తా కథనాలను ఊహాజనితమైనవిగా కొట్టిపారేశారు.



# మాంచెస్టర్‌లో చెత్త రికార్డును టీమిండియా చెరివేస్తుందా?

భారత్, ఇంగ్లాండ్ మధ్య జరుగుతున్న టెస్ట్ సిరీస్ లో ప్రస్తుతానికి ఆథిత్య జట్టు 2-1తో ఆధిక్యంలో ఉంది. ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో నాల్గవ మ్యాచ్ జూలై 23 న ప్రారంభమవుతుంది. మాంచెస్టర్‌లోని ఓల్డ్ ట్రాఫోర్డ్ గ్రౌండ్‌లో ఈ మ్యాచ్ జరుగుతుంది. ఈ మ్యాచ్‌లో భారత జట్టుకు ఇంగ్లాండ్ స్టార్ ఆల్ రౌండర్, కెప్టెన్ బెన్ స్టోక్స్ నుంచి ఇబ్బందులు ఎదురు కానున్నాయి. అతడు ఈ స్టేడియంలో అటు బంతితో పాటు బ్యాట్‌తో కూడా అద్భుతంగా రాణించాడు. మాంచెస్టర్ వేదికగా బెన్ స్టోక్స్ ఆడిన కేవలం 8 మ్యాచ్‌లలోనే 2 సెంచరీలు, 3 హాఫ్ సెంచరీలు సాధించాడు. ప్రపంచంలోని అత్యుత్తమ ఆల్ రౌండర్లలో స్టోక్స్ ఒకడు. బెన్ స్టోక్స్ ఇప్పటివరకు భారత్‌తో జరిగిన సిరీస్‌లో భారీ ఇన్నింగ్స్ ఆడకపోయినా, తన బౌలింగ్‌తో టీమిండియా బ్యాటర్లను చాలా ఇబ్బంది పెట్టాడు. సిరీస్ లో భారత్‌కు కీలకమైన మాంచెస్టర్ టెస్టులో స్టోక్స్ తలనొప్పిగా మారే అవకాశం ఉంది. ఇది అతడికి అచ్చొచ్చిన మైదానం. మాంచెస్టర్ వేదికగా ఆడిన టెస్టుల్లో బ్యాట్, బంతితో మెరుగ్గా రాణించి రికార్డులు తన పేరిట లిఖించుకున్నాడు. మాంచెస్టర్ మైదానంలో ఇంగ్లాండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ మొత్తం 8 మ్యాచ్‌లు ఆడాడు. స్టోక్స్ 579 పరుగులు చేశాడు. మాంచెస్టర్‌లో అతడు దాదాపు 54 సగటుతో పరుగులు సాధించాడు. 2 మైదానంలో బెన్ స్టోక్స్ రెండు శతకాలు, మూడు అర్ధ సెంచరీలు చేయడంతో భారత జట్టుకు మరో ప్లేయర్ నుంచి వచ్చే టెస్టులో ఇబ్బందులు తలెత్తనున్నాయి. బౌలింగ్ లో ఇక్కడ తక్కువ వికెట్లు తీసినా నిలకడగా బౌలింగ్ చేస్తూ బ్యాటర్లను కట్టడి చేయగలగే సత్తా ఉంది. ఈ సిరీస్‌లో బంతితో రాణించిన స్టోక్స్ మాంచెస్టర్‌లో బ్యాట్, బాల్ రెండింటితోనూ టీమిండియాకు ప్రమాదకారిగా మారే అవకాశం ఉందని మాజీ క్రికెటర్లు, విశ్లేషకులు భావిస్తున్నారు. భారత్, ఇంగ్లాండ్ జట్ల మధ్య ఇప్పటివరకు 3 మ్యాచ్‌లు జరగగా... సిరీస్‌లో అతిథ్య జట్టు 2-1తో ఆధిక్యంలో ఉంది. నాల్గవ మ్యాచ్ జులై 23న మాంచెస్టర్‌లో జరగనుంది. భారత జట్టు 89 సంవత్సరాలలో ఇక్కడ ఒక్క టెస్ట్ మ్యాచ్ కూడా గెలవలేదు. ఈ మైదానంలో టీమిండియా ఇప్పటివరకూ 9 మ్యాచ్‌లు ఆడింది. కానీ విజయాన్ని రుచి చూడలేదు. అదే సమయంలో ఇంగ్లండ్ ఈ వేదికగా 4 మ్యాచ్‌లు గెలిచింది. ఐదు మ్యాచ్‌లు డ్రాగా ముగించింది. మరోవైపు సిరీస్ కోల్పోకూడదంటే భారత్ ఈ మ్యాచ్ గెలవడం చాలా అవసరం. ఒకవేళ భారత్ మాంచెస్టర్ టెస్ట్ మ్యాచ్ ఓడిపోతే సిరీస్‌ను కూడా కోల్పోతుంది. చివరి టెస్టులో గెలిచినా ప్రయోజనం ఉండదు. కనుక శుభ్‌మన్ గిల్ సేన కీలకమైన నాలుగో టెస్టులో విజయం సాధించాలని పట్టుదలతో ఉంది. మొదటి మూడు టెస్టుల్లో విఫలమైన ట్రిపుల్ సెంచరీ వీరుడు కరుణ్ నాయర్ పై వేటు వేస్తారని ప్రచారం జరుగుతోంది. అదే కనుక జరిగితే ధ్రువ్ జురెల్ లేక సాయి సుదర్శన్ లలో ఒకరు జట్టులోకి వస్తారు.

# పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో జాతీయ క్రీడా పాలన బిల్లు

## పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు



సోమవారం నుంచి పార్లమెంటు వర్షాకాల సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాల్లో ప్రవేశపెట్టనున్న జాతీయ క్రీడా పాలన బిల్లు, భారత్? క్రీడా రంగంలో కొత్త శకానికి నాంది పలుకుతుందని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్? రిజిజు అన్నారు. ఇదొక చారిత్రాత్మకమైన బిల్లుగా అభివర్ణించారు. ‘ఇప్పుడు ఈ బిల్లు ఆమోదం సజావుగా జరుగుతుందని ఆశిస్తున్నా. ఇంకా రెండు అంశాలు ఉన్నాయి. ఖేలో భారత్ నీతి, యాంటీ డోపింగ్ సవరణ బిల్లు. ఈ రెండు బిల్లులతో కలిపి పార్లమెంట్?లో చర్చించనున్నాం. సభ్యులంతా కచ్చితంగా చరుకుగా పాల్గొంటారని అనుకుంటున్నా. కొత్త బిల్లు ఆమోదం పొందిన తర్వాత, దేశంలో ఒక కొత్త క్రీడా సంస్కృతికి నాంది పలుకుతుంది. ఇప్పటికే ఖేలో ఇండియా కార్యక్రమం క్రీడలపై అవగాహనను పెంచింది’ అని కిరణ్ రిజిజు అన్నారు. 2019 నుంచి 2021 వరకు రెండు సంవత్సరాలు పాటు కిరెణ్ రిజిజు కేంద్ర క్రీడల మంత్రిగా ఉన్నారు. ఇక ఈ బిల్లు జాతీయ క్రీడా సమాఖ్యలు, ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్‌లో సుపరిపాలన కోసం స్పష్టమైన చట్రాన్ని రూపొందించడానికి ప్రయత్నిస్తోంది. ఎన్ఎస్ఎఫ్‌లు గుర్తింపు ఇవ్వడం, నిధులు మంజూరు చేయడం వంటి అంశాలు ఈ బిల్లులో ఉంటాయి. అంతేకాకుకండా క్రీడా నిర్వహణదారుల కోసం రెగ్యులేటరీ బోర్డును ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన ఉంది. పరిపాలనా, ఆర్థిక, నైతిక ప్రమాణాల అమలును ఈ నియంత్రణ బోర్డు పర్యవేక్షించనుంది. ఈ బిల్లులో భాగంగా నియంత్రణ బోర్డుతో పాటు నైతిక, వివాద పరిష్కార సంఘాలు ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన ఉంది. ఇవి పరిపాలనలో పాదర్శకతను తీసుకురావడమే కాకుండా, క్రీడాకారులు, నిర్వాహకుల మధ్య ఎన్నికలు, ఎంపికలు వంటి అంశాలపై తలెత్తే వివాదలను తగ్గించనున్నాయి. అయితే ఈ బిల్లును ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్ తీవ్ర వ్యతిరేకతను వ్యక్తం చేసింది. ఎన్ఎస్ఎఫ్‌లకు నోడల్ బాడీగా నియంత్రణ బోర్డు ఏర్పడితే తమ హోదాను దెబ్బతీస్తుందని భావిస్తోంది. ప్రభుత్వ జోక్యం కోసం భారత్?పై అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ సస్పెండ్ చేసే ప్రమాదం ఉందని ఐఓఏ ప్రస్తుత అధ్యక్షురాలు పీటీ ఉషా సూచించారు. అయితే అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీతో సంప్రదింపులు జరిపిన తర్వాతే బిల్లును రూపొందించినట్లు కేంద్రం తెలిపింది. 2036లో ఒలింపిక్స్ నిర్వహణ కోసం భారత్ బిడ్ వేయాలని చూస్తున్న నేపథ్యంలో ఐఓసీ ఉండటం చాలా కీలకమని కేంద్రం భావిస్తోంది.

# విల్ జాక్స్ మెరుపు శతకం



వైటాలిటీ టీ20 బ్లాస్ట్ 2025 లో సర్రే వర్సెస్ ససెక్స్ మధ్య జరిగిన మ్యాచ్‌లో సర్రే బ్యాటర్ విల్ జాక్స్ మెరుపు శతకంతో పాటు రెండు కీలక వికెట్లు పడగొట్టి తన ఆల్ రౌండర్ ప్రతిభను ప్రదర్శించాడు. అతని అద్భుతమైన ప్రదర్శనతో సర్రే జట్టు 7 పరుగుల తేడాతో విజయం సాధించి, సౌత్ గ్రూప్‌లో అగ్రస్థానానికి దూసుకెళ్లింది. ఎడ్జ్ బాస్టన్‌లో జరిగిన ఈ ఉత్కంఠభరిత మ్యాచ్‌లో, సర్రే టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ ఎంచుకుంది. ఓపెనర్‌గా బరిలోకి దిగిన విల్ జాక్స్ ఆరంభం నుంచే ససెక్స్ బౌలర్లపై విరుచుకుపడ్డాడు. కేవలం 59 బంతుల్లోనే 12 ఫోర్లు, 3 సిక్సర్లతో 100 పరుగులు సాధించి, తన టీ20 కెరీర్‌లో ఐదో శతకాన్ని నమోదు చేసుకున్నాడు. అతనితో పాటు జాసన్ రాయ్ 35 పరుగులు, ర్యాన్ పటేల్ 30 పరుగులు చేయడంతో సరే నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 204 పరుగుల భారీ స్కోరును సాధించింది. అనంతరం 205 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించడానికి బరిలోకి దిగిన ససెక్స్‌కు ఓపెనర్లు డేనియల్ హ్యూస్ (75 పరుగులు), టామ్ క్లార్క్ (41 పరుగులు) శుభారంభం అందించారు. అయితే, మిడిల్ ఓవర్లలో సరే బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో ససెక్స్ రన్ రేట్ తగ్గింది. కీలక సమయంలో విల్ జాక్స్ బౌలింగ్‌లో 2 వికెట్లు తీసి ససెక్స్‌ను దెబ్బతీశాడు. సామ్ కరణ్ కూడా 4 వికెట్లతో అదరగొట్టాడు. చివరి వరకు పోరాడినప్పటికీ, ససెక్స్ 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 197 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఈ విజయం సర్రే జట్టుకు చాలా ముఖ్యమైనది. ఈ మ్యాచ్‌తో సర్రే ఇప్పుడు 2025లో 504 పరుగులతో 50.40 సగటు, 164.70 స్ట్రైక్ రేట్‌తో అత్యంత ప్రభావవంతమైన బ్యాటర్‌గా నిలిచాడు. అంతేకాకుండా, అతని చివరి ఐదు మ్యాచ్‌లలో స్కోర్లు 100, 52, 57, 31, 57 గా నమోదు కావడం అతని అద్భుతమైన ఫామ్‌కు నిదర్శనం. విల్ జాక్స్ ఈ సీజన్‌లో ప్రదర్శిస్తున్న ఈ ఆల్ రౌండర్ ప్రదర్శన, రాబోయే ఐపీఎల్ 2026 వేలంలో అతనికి మంచి ధర పలకడానికి దోహదపడుతుందని క్రీడా విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. సర్రే జట్టు ఈ విజయం ద్వారా సౌత్ గ్రూప్‌లో 11 విజయాలు, కేవలం 3 ఓటములతో అగ్రస్థానానికి చేరుకొని నాకౌట్ దశకు చేరుకుంది. విల్ జాక్స్ ప్రదర్శన అభిమానులను ఎంతగానో ఆకట్టుకుంది.

# వైభవ్ సూర్యవంశీపై కోహ్లీ ఫ్యాన్స్ ఆగ్రహం..

టీమిండియా అండర్-19 జట్టు ప్రస్తుతం ఇంగ్లాండ్ పర్యటనలో ఉంది. యువ ఆటగాడు వైభవ్ సూర్యవంశీ తన ప్రదర్శనతో అందరి దృష్టిని ఆకర్షించాడు. వన్డే సిరీస్‌లో అద్భుతమైన సెంచరీ సాధించి, టెస్ట్‌లోనూ మంచి ఫామ్ కనబరచినప్పటికీ, వైభవ్ ఇప్పుడు సోషల్ మీడియాలో చర్చకు కారణమయ్యాడు. అయితే ఈ సారి అతని ఆట కాదు.. వైభవ్ ధరించిన జెర్సీనే వివాదానికి దారితీసింది. యూత్ టెస్ట్ మ్యాచ్ సందర్భంగా వైభవ్ సూర్యవంశీ మైదానంలోకి అడుగుపెట్టినప్పుడు వైభవ్ సూర్యవంశీ ధరించిన జెర్సీపై నంబర్ 18 అని ఉంది. యూత్ టెస్ట్ మ్యాచ్‌లో వైభవ్ సూర్యవంశీ జెర్సీ నంబర్ 18 ధరించడం క్రికెట్ అభిమానులలో తీవ్ర ఆగ్రహాన్ని కలిగించింది. ఈ నంబర్ జెర్సీ దిగ్గజ క్రికెటర్ విరాట్ కోహ్లీకి చెందినది కావడమే దీనికి కారణం. విరాట్ కోహ్లీ రిటైర్ అయ్యే వరకు మరెవరూ ఈ నంబర్ జెర్సీ ధరించకూడదని కోహ్లీ ఫ్యాన్స్ తీవ్రంగా మండిపడుతున్నారు. అభిమానులు వైభవ్ 18వ నంబర్ జెర్సీని ధరించడం గమనించగానే.. సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున స్పందనలు వెల్లువెత్తాయి. విరాట్ కోహ్లీ టెస్ట్ క్రికెట్ నుండి రిటైర్ అయిన తర్వాత కూడా, ఈ నంబర్‌ను మరెవరికైనా ఇవ్వడం సరికాదని చాలా మంది యూజర్లు తమ అసంతృప్తిని వ్యక్తం చేశారు. కొంతమంది బీసీసీఐని అప్పీల్ చేస్తూ, విరాట్ టెస్ట్ జెర్సీ నంబర్ 18ని రిటైర్ చేయాలని, తద్వారా భవిష్యత్తులో ఏ ఆటగాడు దీనిని ధరించకుండా చూడాలని అన్నారు. భారత టెస్ట్ క్రికెట్‌లో విరాట్ సాధించిన స్థానాన్ని, దాని గుర్తింపును ఎల్లప్పుడూ అలాగే ఉంచాలని అభిమానులు వాదిస్తున్నారు. విరాట్ కోహ్లీ తన అంతర్జాతీయ కెరీర్ మొత్తం జెర్సీ నంబర్ 18ని ధరిస్తూ ఎన్నో రికార్డులు నెలకొల్పాడు. ఈ నంబర్ కోహ్లీకి ఒక ప్రత్యేక గుర్తింపు. అతను టెస్ట్ క్రికెట్, టీ20ల నుండి రిటైర్ అయినప్పటికీ, వన్డేలలో ఇప్పటికీ చురుకుగా ఉన్నాడు. ఈ నేపథ్యంలో అండర్-19 క్రికెటర్ వైభవ్ అదే నంబర్ జెర్సీ ధరించడం అభిమానులను తీవ్రంగా నిరాశపరిచింది. అయితే, ఈ విషయమై బీసీసీఐ అధికారికంగా స్పందిస్తూ, అండర్-19, ఇండియా ‘%ూ%’ జట్లకు లేదా డొమెస్టిక్ స్థాయి క్రికెట్‌కు జెర్సీ నంబర్లు కేవలం ఆటగాళ్ల అభిరుచిపైనే ఆధారపడి ఉంటాయని వివరించింది. అంతర్జాతీయ స్థాయిలో మాత్రమే జెర్సీ నంబర్లకు ప్రత్యేక గుర్తింపు ఉంటుందని బీసీసీఐ పేర్కొంది. అయినా కానీ, ఇది కోహ్లీ అభిమానులకు సంతోషాన్ని ఇవ్వలేదు. వారు సచిన్ టెండూల్కర్ జెర్సీ నంబర్ 10ని బీసీసీఐ రిటైర్ చేసిన ఉదాహరణను గుర్తు చేస్తున్నారు. సచిన్ అంతర్జాతీయ క్రికెట్ నుండి రిటైర్ అయిన తర్వాత, అతని 10 నంబర్ జెర్సీని మరెవరూ ధరించకుండా బీసీసీఐ గౌరవించింది. అదే విధంగా, కోహ్లీ నంబర్ 18 విషయంలో కూడా అదే గౌరవం ఉండాలని వారు డిమాండ్ చేస్తున్నారు. కోహ్లీ అంతర్జాతీయ క్రికెట్ నుండి పూర్తిగా రిటైర్ అయ్యే వరకు, ఈ నంబర్‌ను మరెవరూ ధరించకూడదని అభిమానులు కోరుకుంటున్నారు. ఇక, 14 ఏళ్ల వయసులోనే వైభవ్ సూర్యవంశీ అద్భుత ప్రతిభ చూపిస్తూ డొమెస్టిక్ స్థాయిలో తనదైన గుర్తింపు తెచ్చుకున్నాడు. ఇంగ్లాండ్‌తో జరిగిన యూత్ వన్డేల్లో ఆకట్టుకున్న అతను యూత్ టెస్ట్‌లో తన సత్తా చాటాడు. అలాగే, బౌలింగ్‌లో రెండు కీలక వికెట్లు తీసి, వికెట్ సాధించిన అతి పిన్న వయస్కుడైన భారత ఆటగాడిగా కూడా రికార్డు సృష్టించాడు. వైభవ్ టాలెంట్‌పై ఎవరికీ సందేహం లేదు. అతను ఒక ఆశాజనకమైన యువ ఆటగాడు. కానీ, కోహ్లీ వారసత్వంతో నాటకీయంగా ముడిపడిన 18 నంబర్ జెర్సీ ధరించడం అవసరమా అనే దానిపై మాత్రం భిన్నాభిప్రాయాలు చెలరేగుతున్నాయి. ఒకవైపు యువ ఆటగాళ్లకు తమకు నచ్చిన జెర్సీ నంబర్లు ధరించే స్వాతంత్ర్యం ఉండాలని వాదిస్తుండగా, మరోవైపు విరాట్ కోహ్లీ వంటి దిగ్గజాలకు గౌరవం ఇవ్వడం ముఖ్యమని కోహ్లీ అభిమానులు వాదిస్తున్నారు.



ఈ వివాదం రాబోయే రోజుల్లో ఎలాంటి మలుపు తిరుగుతుందో చూడాలి.

Printed, published and owened by GOTTIPARTHI MADHURI, printed at MADHURI OFFSET PRINTERS H.NO 3-133, BC colony yadagirigutta, dist : Yadadri Buvanagiri pin : 508115, Ts Publictions at Madhuri publications. Editor : GOTTIPARTHI BHASKER. RNA TELTEL /2021/80986